www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 150 | ఆదివారం 21, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321



పాకిస్తాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్ భార్య సానియా మిర్జాకు షాక్ ఇచ్చాడు. తన భార్య టెన్నిస్ క్రీడాకారిణి సానియా మిర్జాతో దూరంగా ఉంటోన్న అతను మరోసారి పెళ్లి పీటలెక్కాడు. పాకిస్తాన్‌కే చెందిన ప్రముఖ నటి సనా జావేద్‌తో కలిసి శనివారం నిఖా చేసుకున్నాడు. గత కొంత కాలంగా వీరిద్దరూ రిలేషన్ షిప్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో సానియాతో షోయబ్ విడాకులు తీసుకుంటున్నట్లు ప్రచారం జరిగింది.

వార్త 2లో



# సకల సమస్యలకు ప్రజాస్వామ్యమే పరిష్కారం

లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి భారతీయ మూలాలున్న బ్రిటిష్ పార్లమెంట్ మెంబర్లను కలుసుకున్నారు. చారిత్రాత్మకమైన వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'భారత్, బ్రిటన్ మధ్య బలమైన బంధాలలో ఒకటైన ప్రజాస్వామ్యం. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచడమే అత్యవసరం...'అన్నారు. వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ ను యునెస్కో 1016 సంవత్సరంలోనే ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది.

- భారతీయ మూలాలున్న ఎంపీలతో రేవంత్ రెడ్డి భేటీ
- పలు సమస్యలపై వారితో చర్చించిన సీఎం





రాష్ట్రంలో ఈనెల 25 వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం జరపడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులను, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారులను, జిల్లాల ఎన్నికల అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.

వార్త 2లో

# ముందు వంద రోజుల్లో హామీలు అమలు చేయండి

- వందమీటర్ల లోతు పాతిపెట్టుడు సంగతి తరవాత
- రాష్ట్రంలో కరెంట్ బిల్లులు ఎవరూ కట్టవద్దు
- సోనియా ఇంటికి బిల్లులు పంపండి
- హైదరాబాద్, సికింద్రాబాద్ సమీక్షలో కెటిఆర్

2లో

బిఆర్ఎస్‌ను వందమీటర్ల లోపల బొంద పెడ్తానన్న సీఎం రేవంత్ రెడ్డిపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. తెలంగాణ తెచ్చినందుకా.. తెలంగాణను అభివృద్ధి చేసినందుకా లేక మిమ్మల్ని, మీ దొంగ హామీలను ప్రశ్నిస్తున్నందుకా అని నిలదీశారు.





## బిఆర్ఎస్‌ను బొందపెట్టి తీరుతాం

పులి బయటకు వస్తే బోనులో పడేస్తాం
కెటిఆర్ వ్యాఖ్యలపై రేవంత్ గట్టి కౌంటర్

2లో



## కాంగ్రెస్ వైపు ఎంఐఎం మొగ్గు ?

లండన్‌లో సిఎం రేవంత్‌తో అక్బరుద్దీన్ భేటీ
రాజకీయ చర్చకు దారితీస్తోన్న సమీకరణాలు

వార్త 2లో



# రాష్ట్రంలో కొనసాగిన ఆలయాల పరిశుభ్రత

హనుమాన్ ఆలయంలో తమిళిసై శుభ్రత
భాగ్యలక్ష్మి ఆలయంలో కిషన్ రెడ్డి సతీమణి పరిశుభ్రత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

అయోధ్య ప్రతిష్టాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో ఆలయాల శుభ్రత కొనసాగుతోంది. ఇప్పటికే బిజెపి నేతలు ఆలయాలను శుభ్రం చేశారు. తాజాగా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ తమిళసై ఖైరతాబాద్‌లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించి,ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు.నంతరం లక్ష్మణ సమేత సీతారాములను దర్శించుకున్నారు. నవగ్రహ ప్రదక్షిణ చేశారు. అలాగే పాతబస్తీ భాగ్యలక్ష్మి ఆలయాన్ని కిషన్ రెడ్డి సతీమణి శుభ్రం చేశారు. చీపురుపట్టి ఆమె ఊడ్చారు. మోడీ వల్లనే ఇవాళ అయోధ్య ఆలయం సాకారం అయ్యిందని అన్నారు.



## అన్నిరంగాల్లో అభివృద్ధి బిజెపి లక్ష్యం

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్

నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :

దేశం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేయడమే బీజేపీ సంకల్పమని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. సిరికొండ మండలంలోని కొండాపూర్‌లో వికసిత్ భారత్‌సంకల్ప యాత్రలో ఆయన పాల్గొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనట్లు కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయగా, రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా నిర్వీర్యం చేసిందన్నారు. అనంతరం లొంక రామలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి, కార్యదర్శి నక్క రాజేశ్వర్, మండలాధ్యక్షుడు రాజేశ్వర్, సర్పంచ్ రమేశ్, బీసీ సెల్‌జిల్లా కార్యదర్శి రామస్వామి, పాల్గొన్నారు.

## భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రింగ్‌రోడ్డు

వార్త 5లో



## తమిళనాడులో ప్రధాని ఆలయ సందర్శన

శ్రీరంగంలో గజరాజు ఆశిస్సులు తీసుకున్న మోడీ

చెన్నై, అక్షిత ప్రతినిధి :

ప్రధాని మోడీ తమిళనాడు పర్యటనలో పలు ఆలయాలను సందర్శించారు. తమిళనాడులోని తిరుచిరాపల్లిలో ప్రధాని మోదీ పర్యటనలో ఇవాళ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. జనవరి 22న అయోధ్య రాములోరి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముందు తిరుచిరాపల్లిలోని శ్రీ రంగనాథ స్వామి ఆశీర్వాదానికి వచ్చారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అక్కడే ఉన్న ఆండాళ్ అనే గజరాజుకి ప్రధాని మేత తినిపించారు. అనంతరం గజరాజు ప్రధానిని ఆశీర్వదించింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రధాని మోదీకి దేవుడి ఆశీర్వాదం లభించిందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని కంబరామాయణం శ్లోకాలను విన్నారు. అనంతరం రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

# సానియా మిర్జాకు షోయబ్ షాక్ మూడో పెళ్లి చేసుకున్న క్రికెటర్ నటి సనా జావేద్‌తో నిఖా

**లాహోర్,అక్షిత ప్రతినిధి :**

పాకిస్తాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్ భార్య సానియా మిర్జాకు షాక్ ఇచ్చాడు. తన భార్య టీమిండియా టెన్నిస్ క్రీడాకారిణీ సానియా మిర్జాతో దూరంగా ఉంటోన్న అతను మరోసారి పెళ్లి పీటలెక్కాడు. పాకిస్తాన్‌కే చెందిన ప్రముఖ నటి సనా జావేద్‌తో కలిసి శనివారం నిఖా చేసుకున్నాడు. గత కొంత కాలంగా వీరిద్దరూ రిలేషన్ షిప్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో సానియాతో షోయబ్ విడాకులు తీసుకుంటున్నట్లు ప్రచారం జరిగింది. అయితే వీటిపై ఎవరూ అధికారికంగా స్పందించిన దాఖలాలు లేవు. కానీ సడెన్‌గా మరోసారి పెళ్లి చేసుకుని షాక్ ఇచ్చాడు షోయబ్. ఇందుకు సంబంధించిన ఫొటోలను షోయబ్ నే ట్విట్టర్ లో షేర్ చేసుకోవడం గమనార్హం. సానియాతో విడాకుల ప్రచారం సాగుతుండగానే షోయబ్, సనాల పెళ్లి ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. సానియా, షోయబ్‌లది కూడా ప్రేమ వివాహం. ఇద్దరూ 2010లో హైదరాబాద్‌లో ముస్లిం సంప్రదాయ పద్ధతిలో వివాహం చేసుకున్నారు, ఆ తర్వాత పాకిస్థాన్‌లోని సియాల్‌కోట్‌లో వలీమా వేడుక చేసుకున్నారు. మాలిక్, సానియా మిర్జాలకు 2018లో ఇజాన్ అనే కుమారుడు జన్మించాడు. సానియా మిర్జా తన కుమారుడితో దుబాయ్ లో ఉండిపోతే, షోయబ్ మాలిక్ మాత్రం ఎక్కువగా పాకిస్తాన్‌లోనే ఉంటున్నాడు. ఇటీవల కుమారుడి బర్త్ డే వేడుకల్లో పాల్గొన్నప్పటికీ పలకరించుకున్న దాఖలాలు కూడా లేవు. తమ బంధంపై బయట ఏనాడు మాట్లాడని సానియా, షోయబ్ సోషల్ మీడియాలో మాత్రం క్రిప్టిక్ పోస్టులు షేర్ చేస్తూ ఉన్నారు. రెండు రోజుల క్రితం కూడా 'పెళ్లి కష్టం.. విడాకులు ఇంకా కష్టం' అంటూ సానియా పోస్ట్ షేర్ చేసింది. దీంతో వీరి విడాకుల వార్తలు మళ్లీ గుప్పుమన్నాయి. ఇప్పుడు ఏకంగా మరో పెళ్లి చేసుకుని షోయబ్ షాక్ ఇచ్చాడు. కాగా ఇది షోయబ్ మాలిక్‌కి ఇది మూడో పెళ్లి అని తెలుస్తోంది. సానియాతో వివాహానికి ముందు, మాలిక్ అయేషా సిద్ధిఖీ అనే అమ్మాయిని వివాహం చేసుకున్నట్లు ప్రచారం ఉంది.మరోవైపు సనా జావేద్ కు ఇది రెండవ వివాహం. సనా జావేద్ గతంలో పాకిస్థానీ సింగర్ ఒమర్ జస్వాల్‌తో రిలేషన్‌షిప్‌లో ఉంది. పెళ్లి కూడా చేసుకుందని తెలుస్తోంది. తన పెళ్లి ఫొటోలను ఇన్ స్టాలో పోస్ట్ చేయటంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ అల్లా మమ్మల్ని జంటగా సృష్టించారు అని కామెంట్ చేశాడు. షోయబ్ మాలిక్ పెళ్లి ఫొటోలు బయటకు రావటంతో.. సానియా మిర్జాతో విడాకులు అనేది కన్ఫామ్ అయినట్లే.. కొన్ని రోజుల క్రితం విడాకుల అంశంపై సానియా కామెంట్లు చేయటం చూస్తుంటే.. అప్పటికే వీరి విడాకులు అయిపోయినట్లు.. ఇప్పుడు షోయబ్ కొత్త పెళ్లితో నిర్ధారణ అవుతుంది. షోయబ్ మాలిక్ వయస్సు 41 ఏళ్లు.. సానియా వయస్సు 35 ఏళ్లు.

# బిఆర్‌ఎస్‌ను బొందపెట్టి తీరుతాం పులి బయటకు వస్తే బోనులో పడేస్తాం కెటిఆర్ వ్యాఖ్యలపై రేవంత్ గట్టి కౌంటర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వచ్చే ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌ను మరింతగా బొందపెట్టడం ఖాయమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా నెట్టే ఛాన్స్ లేదని లండన్ పర్యటనలో ఉన్నారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి గట్టి కౌంటర్ ఇచ్చారు. పులి బయటికొస్తుందని ఇటీవల వ్యాఖ్యలు చేసిన కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. పులి బయటికి వస్తే బోనులో వేసి చెట్టుకు వేళాడదీస్తామని రేవంత్ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం లండన్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం పలు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఆ తర్వాత అక్కడ ఉన్న తెలంగాణ వ్యక్తులు, కాంగ్రెస్ అభిమానులతో రేవంత్ భేటీ అయ్యారు. ఆ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ చుద్దామన్నా కూడా కనిపించదని వ్యాఖ్యానించారు.అంతేకాదు వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయానికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ గుర్తే ఉండదని రేవంత్ అన్నారు. కేసీఆర్‌ను పులితో పోల్చిన కేటీఆర్ వ్యాఖ్యల నేపథ్యంలో రేవంత్ రెడ్డి లండన్ వేదికగా స్పందించారు. ఒక్క ఎన్నిక విషయంలోనే బీఆర్ఎస్ నేతలు బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నేతలకు మాత్రం ఆహంకారం తగ్గలేదన్నారు. వారి గర్వం, అహంకారం తగ్గించే బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమిపాలైన తర్వాత వారికి భయం పట్టుకుని ఇలా మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు.

# రాష్ట్రంలో కొనసాగిన ఆలయాల పరిశుభ్రత

**హనుమాన్ ఆలయంలో తమిళిసై శుభ్రత**

**భాగ్యలక్ష్మి ఆలయంలో కిషన్ రెడ్డి సతీమణి పరిశుభ్రత**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అయోధ్య ప్రతిష్టాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో ఆలయాల శుభ్రత కొనసాగుతోంది. ఇప్పటికే బిజెపి నేతలు ఆలయాలను శుభ్రం చేశారు. తాజాగా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ తమిళిసై ఖైరతాబాద్‌లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించి,ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం లక్ష్మణ సమేత సీతారాములను దర్శించుకున్నారు. నవగ్రహ ప్రదక్షిణ చేశారు. అలాగే పాతబస్తీ భాగ్యలక్ష్మి ఆలయాన్ని కిషన్ రెడ్డి సతీమణి శుభ్రం చేశారు. చీపురుపట్టి ఆమె ఊడ్చారు. మోడీ వల్లనే ఇవాళ అయోధ్య ఆలయం సాకారం అయ్యిందని అన్నారు. ఈ నెల 22న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో దేశంలో ఉన్న అన్ని ఆలయాను శుభ్రం చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హనుమాన్ ఆలయంలో స్వచ్ఛ అభియాన్ చేపట్టారు. అయోధ్యలో శ్రీరామమందిరం ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలను శుభ్రం చేయాలని దేశ ప్రజలను ప్రధాని మోదీ అభ్యర్థించారు. జనవరి 22 నాటికి దేశంలోని అన్ని పుణ్యక్షేత్రాలు, దేవాలయాలను శుభ్రం చేయాలని, స్వచ్ఛతా ప్రచారాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈ నెల 12న మహారాష్ట్రలోని నాసిక్‌లో పర్యటించిన ప్రధాని.. శ్రీ కాలారామ్ ఆలయాన్ని శుభ్రం చేసిన విషయం తెలిసిందే.



# ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవం

**అదేరోజు జెఎన్‌టియులో అవగాహన సదస్సు**

**ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై హాజరు**

**ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వెల్లడి**

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో ఈనెల 25 వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం జరపడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులను, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారులను, జిల్లాల ఎన్నికల అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవాలకు –ఓటింగ్‌కు మించినదేదీ లేదు, నేను తప్పక ఓటేస్తాను అనే అంశాన్ని ఎంపిక చేశారు. కూకట్‌పల్లి జెన్‌టియు ఆడిటోరియంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈకార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరైతారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమాల్లో విద్యాసంస్థలు మొదలైనవాటిని కూడా భాగస్వాములను చేయాలని, ఉదయం 11 గంటలకు రాష్ట్ర స్థాయిలో ఎన్నికల ప్రతిజ్ఞ తీసుకునేలా ఏర్పాటు చేయాలని ప్రధాన కార్యదర్శులకు రాసిన లేఖలో కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. బూత్ స్థాయి నుంచి రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవాలను నిర్వహించాలని డీఈఓలతో సహా సంబంధిత అధికారులందరికి రాష్ట్ర అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్నికల సంఘం కార్యక్రమాలపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఆయన ఈ మేరకు మార్గదర్శకాలను జారీ చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో విద్యాలయాల్లో డిబేట్లు, డ్రాయింగ్‌లు మొదలైన వాటిలో పోటీలు, అన్ని బహిరంగ ప్రదేశాలలో పోస్టర్లు, బ్యానర్‌లను ప్రదర్శించడం, సెమినార్లు, వెబ్‌నార్లు, ప్రకటనలు, ప్రచారాలు మొదలైనవాటిని నిర్వహించడం వంటివి చేపట్లనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో పోస్టల్, రైల్వేలు, పంచాయత్ రాజ్ సంస్థల వంటి ప్రభుత్వ సంస్థలను, సామాజిక సేవా సంస్థలు, ఇతర ప్రజాసంఘాలను కూడా నిమగ్నం చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారి స్థాయిలో కొత్త ఓటర్లను సత్కరించి, వారికి కొత్త ఓటర్ ఎపిక్ కార్డులు జారీ చేయాలని, ఈ కార్యక్రమాలకు వీలైనంత ఎక్కువ ప్రచారం కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ స్టేషన్లలో కనీస సౌకర్యాలు, ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, నైతిక ఓటింగ్, ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌లవంటి వాటికి స్థానిక భాషల్లో ప్రచారం కల్పించడానికి సమాచారాన్ని సృజనాత్మకంగా అభివృద్ధి చేయాలనీ, వాట్సాప్ గ్రూపులు, ఇతర సోషల్ మీడియా వేదికల ద్వారా వాటిని ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమాల అమలుకు పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని డీఈవోలందరినీ ఆదేశించారు. ఈసమావేశంలో అదనపు సిఇఓ లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్, రోనాల్ రోస్, కలెక్టర్లు అనుదీప్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైపు ఎంఐఎం మొగ్గు ?

**ొలండన్‌లో సిఎం రేవంత్‌తో అక్బరుద్దీన్ భేటీ**

**రాజకీయ చర్చకు దారితీస్తోన్న సమీకరణాలు**

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

పార్మలెంట్ ఎన్నికలకు ముందు తెలంగాణ రాజకీయాలు మారుతున్నాయి. లండన్ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్‌రెడ్డిని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కలవడం రాజకీయంగా చర్చకు దారితీస్తోంది. సీఎం రేవంత్ రెడ్డితో అక్బరుద్దీన్ భేటీ కావడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డిని అక్బరుద్దీన్ కలవడం పట్ల రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బొటాబోటీ మెజార్టీ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చంటూ ప్రతిపక్షాలు హెచ్చరిక వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డిని ఎంఐఎం నేత అక్బరుద్దిన్ కలవడం సహజంగానే కాంగ్రెస్, ఎంఐఎంలు పరస్పరం కలిసి నడుస్తాయన్న చర్చలను రేకెత్తించింది. ప్రస్తుతం అసెంబ్లీలో 119స్థానాల్లో కాంగ్రెస్‌కు 64, మిత్రపక్షం సీపీఐకి 1 స్థానం, ఎంఐఎంకు 7, బీజేపీకి 8, బీఆరెస్‌కు 39స్థానాలున్నాయి. బీఆరెస్, బీజేపీలు ప్రభుత్వాన్ని పడగొట్టే క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరైనా చేజారినా రేవంత్ ప్రభుత్వం మైనార్టీలో పడే అవకాశముంది. అలాంటి పరిస్థితుల్లో ఎంఐఎం మద్దతు కీలకంగా మారనుంది. సాధారణంగా మజ్లిస్ వ్యూహం అధికార పార్టీతో ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండటం. కాంగ్రెస్ తోనూ అలాగే ఉంటుంది. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడేటప్పుడు మొహమాటాలు పెట్టుకోరు. ఏ స్థాయిలో అవకాశం వస్తే ఆ స్థాయిలో నిలదీస్తారు. కానీ బయట రాజకీయం మాత్రం భిన్నంగా ఉంటుంది. మజ్లిస్ పాతబస్తీలో తమ బేస్ ను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. అందుకే తెలంగాణ అధికార పార్టీతో సన్నిహితంగా ఉండి.. పాతబస్తీలోకి అడుగు పెట్టకుండా చూసు కుంటుంది. మిగతా తెలంగాణ మొత్తం ఆ పార్టకి మద్దతుగా ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీకి అలాగే మద్దతుగా నిలిచింది. కేసీఆర్ మళ్లీ సీఎం అవడానికి చాలా మద్దతు ఇచ్చింది. కానీ కాంగ్రెస్ విజయం సాధించింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు రానున్నాయి. బీఆర్ఎస్ పాత్ర పరిమితంగా కనిపిస్తోంది. జాతీయ స్థాయిలో పోటీ చేయాలన్న ప్రయత్నాలు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో గల్లంతు అయ్యాయి. ఇప్పుడు మజ్లిస్ కు కాంగ్రెస్ తో సన్నిహితంగా ఉండటమే కీలకం. అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ ప్రచారం చేసినా ముస్లిం వర్గాలు బీఆర్ఎస్ వైపు కాకుండా కాంగ్రెస్ వైపు మొగ్గారని ఓటింగ్ సరళిని బట్టి అర్థమవుతుంది.



అదిగాక బీజేపీకి వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పోరాడుతుంది. ఇండియా కూటమిని ముందుండి నడిపిస్తుంది. జాతీయ రాజకీయాలు బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ, కాంగ్రెస్ సారధ్యంలోని ఇండియా కూటమిలు అన్నట్లుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో బీఆరెస్, ఎంఐఎంలు ఏదో ఒక పక్షంకు ఎన్నికల ముందు లేదా తర్వాతా మద్దతునివ్వక తప్పని పరిస్థితి తలెత్తవచ్చు. లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీజేపీ, బీఆరెస్‌ల మధ్య రాష్ట్రంలో త్రిముఖ పోటీ సాగనుంది. ఇంకోవైపు బీజేపీ, బీఆరెస్‌లు లోపాయి అవగాహనకు రావచ్చన్న ప్రచారం కూడా వినిపిస్తున్నది. తెలంగాణలో అధికార పార్టీగా కాంగ్రెస్ మెజార్టీ సీట్లు గెలుచుకుని అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు గాలి వాటం కాదని చాటల్సిన అవసరముంది. ఇటు రాష్ట్రంలోనూ, అటు జాతీయ స్థాయిలోనూ కాంగ్రెస్ విజయానికి మైనార్టీ ఓటర్ల అండ కూడా అవసరమే. ఎంఐఎంకు కూడా బీజేపీ ఓటమే ప్రధాన లక్ష్యమంటుంది. అందుకు పరస్పర రాజకీయ ప్రయోజనాల నేపథ్యంలో కాంగ్రెస్, ఎంఐఎంలు భవిష్యత్తు రాజకీయాల్లో కలిసి సాగాలన్న ఆలోచనకు రావచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్, అక్బరుద్ధీన్‌ల భేటీ జరిగి ఉండవచ్చని, రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి సాగినా ఆశ్చర్యం లేదన్న ప్రచారం సాగుతున్నది. అయితే మజ్లిస్ ఎప్పుడూ ఏ కూటమిలో నేరుగా చేరదు.. తెర వెనుక సహకారంకు మాత్రమే పరిమిత మవుతుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఎంఐఎం శాసన సభ పక్ష నేత అక్బరుద్ధీన్ ఒవైసీలు లండన్ నగరంలో పర్యటించారు. లండన్ షార్డ్ ను సందర్శించారు. అక్కడ నుండి లండన్ అర్బన్ లేఔట్, అభివృద్ధిని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. 72 అంతస్తుల పైభాగంలో, 309 మీటర్ల పొడవు ఎత్తు నుండి , నిండుగా ఉన్న థేమ్స్ నది లండన్ ఉత్తరం వైపు ప్రాచీన నగరంతో ఆధునిక పశ్చిమ భాగాన్ని ఎలా కలుపుతుందో పరిశీలించారు. హైదరాబాద్ నగర అభివృద్ధి, మూసీ రివర్ అభివృద్ధి చర్యల కోణంలోనే ఈ పరిశీలన చేశారు. అయితే దీని వెనుక రాజకీయం ఉందనే ప్రచారం సాగుతోంది.

# సకల సమస్యలకు ప్రజాస్వామ్యమే పరిష్కారం

**భారతీయ మూలాలున్న ఎంపీలతో రేవంత్ రెడ్డి భేటీ**

**పలు సమస్యలపై వారితో చర్చించిన సిఎం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి భారతీయ మూలాలున్న బ్రిటిష్ పార్లమెంట్ మెంబర్లను కలుసుకున్నారు. చారిత్రాత్మకమైన వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'భారత్, బ్రిటన్ మధ్య బలమైన బంధాలలో ఒకటైన ప్రజాస్వామ్యం. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచడమే అత్యవసరం...'అన్నారు. వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ ను యునెస్కో 1016 సంవత్సరంలోనే ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. ఈ చారిత్రక భవనంలో జరిగిన సమావేశంలో లేబర్ ఎంపీ వీరేంద్ర శర్మతో పాటు మరో ఏడుగురు ఎంపీలు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, నేడు ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. హింస, ఉగ్రవాదం, ప్రజల హక్కుల హరణ, ప్రజాస్వామ్యంపై దాడి లాంటి సమస్యలను ప్రపంచం ఎదుర్కొంటోంది. కేవలం ప్రజాస్వామ్యం ద్వారా ప్రజలను శక్తిమంతులను చేయటమే అసలైన పరిష్కారం అని అన్నారు. ఇరు దేశాల మధ్య చారిత్రక సంబంధాలను ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. 'ఒకప్పుడు మీ దేశం మా దేశాన్ని పరిపాలించింది. మా కాంగ్రెస్ పార్టీనే మీకు వ్యతిరేకంగా పోరాడింది. అప్పుడు మహాత్మగాంధీ ఎంచుకున్న సత్యం, అహింస, న్యాయ పోరాటమే మీ దేశానికైనా మా దేశానికైనా ఇప్పటికీ మార్గదర్శకాలు... అన్నారు. ఇదే సందర్భంగా తన స్వీయ అనుభవాలను సీఎం పంచుకున్నారు. 'నాది గ్రామీణ ప్రాంతం.నేను సామాన్య రైతు బిడ్డను. కేవలం ప్రజాస్వామ్యం వల్లనే నేను ఈ స్థాయికి చేరుకున్నాను. నేనున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య భావనను నరనరాన జీర్ణించుకున్న పార్టీ. నాకు ఈ అవకాశం వచ్చినట్లే.. దేశంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందే అవకాశం ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేస్తేనే సాధ్యమవుతుందని అన్నారు.



# ముందు వందరోజుల్లో హామీలు అమలు చేయండి

**వందమీటర్ల లోతు పాతిపెట్టుడు సంగతి తరవాత**

**రాష్ట్రంలో కరెంట్ బిల్లులు ఎవరూ కట్టవద్దు**

**సోనియా ఇంటికి బిల్లులు పంపండి**

**హైదరాబాద్, సికింద్రాబాద్ సమీక్షలో కెటిఆర్**

**హైదరాబాద్,**

బీఆర్ఎస్‌ను వందమీటర్ల లోపల బొంద పెడ్తానన్న సీఎం రేవంత్ రెడ్డిపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. తెలంగాణ తెచ్చినందుకా.. తెలంగాణను అభివృద్ధి చేసినందుకా లేక మిమ్మల్ని, మీ దొంగ హామీలను ప్రశ్నిస్తున్నందుకా అని నిలదీశారు. వందమీటర్ల లోపల బీఆర్‌ఎస్‌ను బొంద పెట్టే సంగతి తర్వాత చూసుకుందాం కానీ, వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీల సంగతేంటి రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల సన్నాహక సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. రేవంత్ రెడ్డి లాంటి అహంకార నాయకులను టీఆర్ఎస్ పార్టీ తన ప్రస్థానంలో చాలామందిని చూసిందని వెల్లడించారు. మఖలో పుట్టి పుబ్బలో పోయే పార్టీ అని మీలాంటోళ్లు చాలామంది నీలిగిన్రు. అయినా రెండున్నర దశాబ్దాల పాటు నిలబడి, నీలాంటి వాళ్లను మట్టికరిపించిందన్నారు. 'పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీలు కలిసిపోతాయన్నారు. రేవంత్.. కాంగ్రెస్ పార్టీలో ఏక్ నాథ్ షిండేగా మారుతాడు. రేవంత్ రక్తం అంత బీజేపీదే. ఇక్కడ చోటా మోదీగా రేవంత్ రెడ్డి మారిండు. గతంలో అదానీ గురించి అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ఈరోజు అదానీ కోసం వెంటపడుతున్నాడు. స్విట్జర్లాండ్‌లో రేవంత్ రెడ్డి అదానీతో అలైబలై చేసుకున్నాడు. అదానీ–రేవంత్ రెడ్డి ఒప్పందాల అసలు లొగుట్టు బయటపెట్టాలి. రాహుల్ గాంధీ ఏమో అదానీ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే.. ఈ రోజు రేవంత్ రెడ్డి అదానీ కోసం అర్రులు చేస్తున్నాడు. డబుల్ ఇంజన్ అంటే అదానీ, ప్రధాని అని వ్యాఖ్యానించిన రేవంత్.. ఇప్పుడు ట్రిపుల్ ఇంజన్‌గా మారిండు. ఈ జనవరి నెల కరెంటు బిల్లులు ప్రజలు ఎవరూ కట్టవద్దు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతి హామీని నెరవేర్చే దాకా బిల్లులు కట్టొద్దు. స్వయంగా ముఖ్యమంత్రి.. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పినట్లుగానే ఉచిత విద్యుత్ కోసం డిమాండ్ చేయాలి. కరెంటు బిల్లులు అడిగితే అధికారులకు ముఖ్యమంత్రి మాటలను చూపించాలి. సోనియా గాంధీ బిల్లు కడుతుందని ముఖ్యమంత్రి ఎన్నికల అప్పుడు చెప్పిండు. కరెంటు బిల్లు ప్రతులను సోనియా గాంధీ ఇంటికి,10 జన్‌పథ్‌కు పంపించాలి. హైదరాబాద్ నగరంలో ఉన్న ప్రతి ఒక్క మీటర్‌కి గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందించాలి. గృహ జ్యోతి కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలి.. ఇందులో కిరాయి ఇండ్లలో ఉండే వాళ్లకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలి. మహాలక్ష్మి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క మహిళకు రూ.2500 వెంటనే ఇవ్వాలి. ఇచ్చిన హామీలను తప్పించుకోవడానికి కాంగ్రెస్ చూస్తే వదిలిపెట్టే పరిస్థితి లేదు. బీజేపీతో బీఆర్ఎస్‌కు ఏరోజు పొత్తు లేదు.. భవిష్యత్తులోనూ ఉండదు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌కు గత ఐదేండ్లలో ఏం చేసిండో చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రపంచంలోనే అతిపెద్ది లిఫ్ట్



ఇరిగేషన్ ప్రాజెక్టు కడితే, కిషన్ రెడ్డి సీతాఫల్ మండి రైల్వే స్టేషన్‌లో లిఫ్ట్‌లను జాతికి అకింతం చేశారు. ఇదే అయన చేసిన అతిపెద్ద పని. బీఆర్ఎస్ కేసీఆర్ ఆధ్వర్యంలో 36 ఫ్లై ఓవర్లు కడితే.. ఉప్పల్, అంబర్‌పేట ఫ్లై ఓవర్లే సంవత్సరాలైనా కట్టలేక చేతులెత్తేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీని అడ్డుకున్నది ముమ్మాటికి బీఆర్ఎస్ పార్టీనే. బీఆర్ఎస్ వల్లే బీజేపీ సీనియర్ నాయకులు హైదరాబాద్‌లోని పలు నియోజకవర్గాల్లో పోటీకి వెనుకంజ వేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కేవలం ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమే అని గుర్తుంచుకోవాలి. ఓడినా గెలిచినా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజాపక్షమే. కేవలం 50 రోజుల కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల నుంచి మొదలుకొని అనేకమంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. రైతన్నలకు రైతుబంధు అందడం లేదు. మహిళలకు వాగ్దానం చేసిన రూ.2500 రావడం లేదు. ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నది. కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదు 420 హామీలు అని ప్రజలు గుర్తుంచుకోవాలి. వివిధ డిక్లరేషన్ల పేరుతో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేసేదాకా వెంటాడుతాం' అని కేటీఆర్ అన్నారు.

# నియోజకవర్గం లోని ప్రధానమైన సమస్యలను ఒక్కోటిగా పరిష్కారం చేయటం జరుగుతుంది

ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి

గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని సరూర్ నగర్ టూన్చెరువు కట్ట క్రింద ఉన్న హుస్సేన్ మటన్ షాప్ వద్ద జరుగుతున్న టన్నలింగ్ పనులను శనివారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులచే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గడ్డిఅన్నారం డివిజన్ నందు వరదనీటి సమస్యలు తీర్చే ప్రయత్నంలో బాగంగా టన్నలింగ్ పనులు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే దాదాపు 95% పనులు పూర్తి కావడం జరిగింది అని తెలిపారు. మిగతా పనులు త్వరత్వరగా పూర్తి చేయాలని తెలిపారు .గతంలో వరదనీటి సమస్యల కోసం రెండు గేట్లు పెట్టించడం జరిగింది అని గుర్తు చేశారు .దానివల్ల కొంత సమస్య పరిష్కారం కావడం జరిగింది అని తెలిపారు .ఇట్టి పనులు పూర్తి అయితే గడ్డిఅన్నారం డివిజన్ వాసులకు వరదనీటి నుంచి పూర్తి స్థాయిలో సమస్యలు తీరుతాయి అని వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుంది అని తెలిపారు. అట్టి పనుల విషయంలో ప్రజలు కూడా తమ తమ సహాయ





సహకారాలు అందించి నియోజకవర్గ అభివృద్ధికి మీ యొక్క తోడ్పాటు అందించాలని సుధీర్ రెడ్డి కోరారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,రమేష్ ముదిరాజ్ ,రమణ రెడ్డి, ప్రదీప్ ,విక్కీ మరియు అధికారులు ఇరిగేషన్ డి.ఈ.పవన్ కాంట్రాక్టర్ రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహార విందులో పాల్గొన్న మంత్రులు పొంగులేటి, కొండ... జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి...





జనగామ, అక్షిత ప్రతినిధి:

శనివారం రోజున వరంగల్ పర్యటన లో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలోని సిద్దిపేట రోడ్డులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మంత్రులు విచ్చేశారు, మంత్రి వర్యులు శ్రీ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, శ్రీమతి కొండా సురేఖ , పాలకుర్తి ఎంఎల్ఏ యశస్విని, ఝాన్సీ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్, స్టేషన్ఘన్పూర్ ఇంచార్జ్ శ్రీమతి సింగారపు ఇందిరా, జనగామ డీసీసీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి నివాసంలో అల్పాహార విందు కార్యక్రమానికి హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ,జనగామ జిల్లా డిసిపి సీతారాం, ఏసిపి దేవేందర్ రెడ్డి, కొమ్మూరి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, జిల్లా, మండల, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# డిసిపి ప్రవీణ్ కుమార్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన హనుమాన్ దేవాలయ చైర్మన్ నల్ల రఘురామారెడ్డి




ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి

ఇటివల ఎల్బీనగర్ డీసీపీ గా నియమితులైన ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ మర్యాద పూర్వఖంగా కలిసిన కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమా రెడ్డి, ధర్మకర్త మధుసాగర్, నాయకులు కిరణ్, గౌర శ్రీనివాస్ ,చిరంజీవి సాగర్ పాల్గొన్నారు.

# పేదరికానికేదీ కొలమానం?

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

తొమ్మిదేళ్ల వ్యవధిలో దాదాపు 25కోట్లమంది భారతీయులు పేదరికం కరకు కోరల నుంచి బయటపడ్డారని నీతి ఆయోగ్ తాజాగా విడుదల చేసిన చర్చాపత్రం చాటుతోంది. 2013–14లో 29.17శాతంగా నమోదైన పేదరిక నిష్పత్తి 2022–23 నాటికి 11.28శాతానికి దిగివచ్చిందంటోంది. నిరుపేదల సంఖ్య తగ్గుదలలో బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లతోపాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మెరుగ్గా రాణించాయనీ అది కితాబిచ్చింది. వెనకబడిన రాష్ట్రాల్లో పేదరికం వేగంగా క్షీణించడం అసమానతల తెగ్గోతకు దోహదపడుతుందనీ నీతి ఆయోగ్ విశ్లేషిస్తోంది! 2030 సంవత్సరం నాటికి ఆకలి బాధలకు తావులేని ప్రపంచాన్ని ఆవిష్కరించడం



ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో ఒకటి. అటువైపు భారత్ వడివడిగా అడుగులు వేస్తున్నదని సంబరపడటంలో హేతుబద్ధత ఏమిటని ప్రశ్నిస్తున్న ఆర్థికరంగ నిపుణులెందరో– బహుముఖ పేదరికాన్ని మదింపు వేసిన విధివిధానాలపైనే అభ్యంతరాలు లేవనెత్తుతున్నారు. మానవాభివృద్ధి సూచీ క్రోడీకరణలో వ్యక్తి ఆదాయాన్ని కీలక ప్రాతిపదికగా సమితి పరిగణిస్తుంది. తలసరి రాబడిపై ఆధారపడి విద్య, ఆరోగ్యం, జీవన స్థాయీ ప్రమాణాలను లెక్కించి వ్యక్తుల వాస్తవిక స్థితిగతుల్ని నిగ్గుతేలుస్తుంది. ప్రభుత్వపరంగా కల్పిస్తున్న నిర్దిష్ట సదుపాయాల్ని అందుకోలేకపోతున్న పౌరుల శాతమెంతో బహుముఖ పేదరిక సూచీ (ఎంపీఐ) వెల్లడిస్తుంది. వాస్తవంగా దారిద్ర్య తీవ్రతకు అది అద్దం పట్టదంటున్న ఆర్థికవేత్తలు– పేదరిక నిష్పత్తికి ప్రత్యామ్నాయంగా ఎంపీఐ అంచనా వినియోగమే అసంబద్ధమంటున్నారు. జన్‌ధన్ యోజన, పోషణ్ అభియాన్, గరీబ్ కల్యాణ్ యోజన తదితరాలు దారిద్ర్యం కట్టడిలో ప్రధాన భూమిక పోషించాయన్నది నీతి ఆయోగ్ విశ్లేషణ. సుదృఢమైన వృద్ధిరేటు కొరవడిన తరుణంలో అంత్యోదయ పథకాలే ఎల్లకాలం ఆదుకోలేవు. పేదరికం తగ్గింపు అన్నది సర్కారీ గణాంకాల్లో కాదుబీ క్షేత్రస్థాయిలో సంభవించాలంటే– వృద్ధి, సంక్షేమం చెట్టపట్టాలు కట్టి సాగాల్సిందే! దారిద్ర్య రేఖ దిగువన కొరతల కొలిమిలో అలమటిస్తున్న జనరాశి ఎంతో నిగ్గుతేల్చడానికి అనుసరిస్తున్న విధివిధానాలను తప్పులతడకగా నోబెల్ పురస్కార గ్రహీత అమర్త్యసేన్ లోగడ తూర్పారపట్టారు. దేశజనాభాలో 30శాతం వరకు



బీదరికంలోనే మగ్గుతున్నారని 2014లో నిర్ధారించిన రంగరాజన్ కమిటీ నివేదిక– అంతకుముందు పాలకులు హోరెత్తించినవన్నీ కాకిలెక్కలేనని తేల్చేసింది. దేశంలో ఆకలితో నకనకలాడుతున్నవారి సంఖ్య 50 కోట్లని సక్సేనా కమిటీ వెల్లడించగా, 75కోట్లని అర్జున్‌సేన్ గుప్తా కమిటీ లెక్కకట్టింది. వాటిని ఇప్పటికీ ఎవరూ అధికారికంగా తోసిపుచ్చే వీల్లేదు. దేశవ్యాప్తంగా 81.35కోట్లమంది అన్నార్తులకు ఉచితంగా తిండిగింజల పంపిణీ కార్యక్రమాన్ని మరో అయిదేళ్లపాటు మోదీ ప్రభుత్వమే పొడిగించింది. ఇప్పటికీ వ్యవసాయం, చేనేత, లఘు పరిశ్రమలు వంటివి సంక్షోభం పాలబడి కునారిల్లుతున్నందువల్లే కోట్లాది జీవితాలు అర్ధాకలి, పస్తులతోనే గడుస్తున్నాయి. 125 దేశాలను పరిగణనలోకి తీసుకున్న అంతర్జాతీయ క్షుద్బాధా సూచీలో భారత్‌కు 111వ స్థానం దక్కడం– దేశీయంగా ఆకలిమంటల ప్రజ్వలనాన్ని కళ్లకు కడుతోంది. 2018నాటికి దేశంలోని



19కోట్ల నిరుపేదల సంఖ్య 2022నాటికి 35కోట్లకు విస్తరించిందని ఆక్స్‌ఫామ్ నివేదిక స్పష్టీకరించింది. ఆకలిని, పోషకాహార లోపాల్ని దీటుగా ఎదుర్కోవడంలో 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు విఫలమవుతున్నట్లు ఆమధ్య నీతి ఆయోగ్ స్వయంగా వెల్లడించింది. నిక్కచ్చిగా చెప్పాలంటే, 2011–12 తరవాత దేశంలో పేదరిక విస్తృతికి సంబంధించి నిర్దుష్ట సమాచారమేదీ అందుబాటులో లేదు. 2017–18లో చివరిసారి చేపట్టిన వినియోగ వ్యయ సర్వే ఫలితాలను ప్రభుత్వమే తోసిపుచ్చింది. సరైన కొలమానాలు లేని స్థితిలో నీతి ఆయోగ్ ఇప్పుడు వల్లెవేస్తున్నవన్నీ ఉజ్జాయింపు లెక్కలే. జాతీయ నమూనా సర్వే స్థానే పేదరిక అధ్యయనం నిర్వహించాలన్న పార్లమెంటరీ స్థాయీసంఘం సిఫార్సుకు మన్నన దక్కేదాకా– ఎవరేం చెప్పినా... అవన్నీ కాకిలెక్కలే!

# అక్షిత నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన తహసిల్దార్ విశాలాక్షి ..

## అక్షిత ప్రతినిధి:వనమైన వెంకటేష్ గౌడ్



జనగామ, అక్షిత ప్రతినిధి:



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో అక్షిత జాతీయ దినపత్రిక 2024 సంవత్సర నూతన క్యాలెండర్‌ను శనివారము బచ్చన్నపేట మండల కార్యాలయంలో తహసిల్దార్ విశాలాక్షి , జనగామ అక్షిత ప్రతినిధి వనమైన వెంకటేష్ గౌడ్, రెవెన్యూ సిబ్బందితో కలిసి అక్షిత క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలని,నిజాన్ని నిర్భయంగా రాయడంలో అక్షిత జాతీయ దినపత్రిక ముందుండాలని అన్నారు. ప్రజా సమస్యలు, గ్రామాలలో ఉన్న సమస్యలను వెలికి తీయడంలో పత్రికలు ఎంతో దోహదపడతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, రెవెన్యూ సిబ్బంది వివిధ మండలాల అక్షిత రిపోర్టర్ల బృందం పాల్గొన్నారు.

# విద్యార్థులకు గురుకుల పుస్తకాల పంపిణీ

### ఆసర స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ



నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలం కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే విద్యాసంవత్సరంలో ఐదో తరగతి గురుకుల పాఠశాలలో చేరేందుకు ఫిబ్రవరి 11న నిర్వహించే గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సన్నద్ధమయ్యేందుకుగాను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ కొనుగోలు చేసిన గురుకుల స్టడీ మెటీరియల్స్ ను శనివారం పంపిణీ చేసి ఈసందర్బంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు గురుకుల విద్య వరమని, ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్టడీ మెటీరియల్స్ ను ఉపయోగించి గురుకులాల్లో సీటు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెద్దిరెడ్డి శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు జి.అండమ్మ, పి.భార్గవి, సంస్థ సభ్యులు గిరిబాబు, ఏల్లాచారి, శివసాయి,లింగస్వామి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

కోదాడ అక్షిత ప్రతినిధి

అయోధ్యలో శ్రీరాముడి ప్రతిష్ట సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈరోజు ఐదవ రోజు దాతలు ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి , కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్, ప్రముఖ పారిశ్రామికవేత్త నీలా సత్యనారాయణ దంపతుల



సౌజన్యంతో ముఖ్య అతిథి కోదాడ ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా 250 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు నాగుబండి రంగా, అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు, , జాయింట్ సెక్రెటరీ యాద సుధాకర్, రాయపూడి వెంకటనారాయణ మరియు ట్రస్టు సభ్యులు పుల్లఖండం సాంబశివరావు, బండారు శ్రీనివా సరావు గుడుగుంట్ల సాయి, సభ్యులు పాల్గొన్నారు.

# రాజమౌళికి ఘన సన్మానం

### భవిష్యత్ లో మరెన్నో గొప్ప,గొప్ప అవకాశాలు పొందిలీ. జాతీయ అవార్డు గ్రహీత ఈదునూరి రమేష్

అక్షిత న్యూస్ నెక్కొండ :

శనివారం బాలవికాస కేంద్రం, కాజీపేటలో ప్రముఖ కవి,గాయకులు,సినిమా నటుడు, సినీ కళామతల్లి ఆశీస్సులతో అంచెలంచెలుగా ఎదుగుతున్న మన మానుకోట ముద్దుబిడ్డ జబర్దస్త్ రాజమౌళినీ ప్రముఖ సమాజ సేవకుడు,అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత ఈదునూరి రమేష్ మరియు మహిళ, రైతు సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగ సత్కరించడం జరిగింది. అనంతరం ఈదునూరి రమేష్ మాట్లాడుతు,సోదర సామానులు రాజమౌళి తన విద్యార్థి దశలో విద్యారంగ సమస్యల పైన విద్యార్థి నాయకుడిగా బాధ్యతలు చేపట్టి ఎనలేని పోరాటాలు చేస్తు, తన గానంతో ఎంతో మంది విద్యార్థులను ప్రభావితం చేస్తు అటు చదువు పైన మరో వైపు సమస్యలను ఎదర్కొనే విధివిధానాల పైన ఎనలేని చైతన్య కార్యక్రమాలు నిర్వహించాడు. కళామతల్లి దీవెనలతో కృషి పట్టుదలతో ఒక మంచి కవిగ, అద్భుతమైన గాయకుడిగా ఈ సమాజంలో ప్రతిష్టాత్మక గుర్తింపు పొందుతు నటనలో తనదైన శైలిలో ప్రేక్షకులను మేప్పించి తెలుగు ప్రజలు ఎక్కువగా మక్కువ చూపుతున్న ఈ టీవి ఛానల్ లో మల్లెమాల వారి ప్రొడక్షన్ లో నిర్వహిస్తున్న జబర్దస్త్ షోలో నవరసాలు కలబోస్తు నటించి ప్రేక్షకుల అభిమానం పొందుతున్న గొప్ప నటడు మన సోదరుడు. ఈ మధ్య కాలంలో విడుదల అయినటువంటి బోళా శంకర్ సినిమాలో సినీ వినీలాకాశంలో అగ్రగణ్యుడు, తెలుగు ప్రజల అందాల హీరో, కోట్లాది అభిమానులను సంపదించుకున్న మెగాస్టార్ చిరంజీవితో నటించి మరింతగా నటనలో మంచి పేరు తెచ్చుకున్నాడు. అంతే కాకుండా మరికొన్ని టీవీ షోలలో, షార్ట్ ఫిల్మ్ లలో యూట్యూబ్ వీడియోలు చేస్తు తన ప్రతిభను కనపరుస్తు తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యాడు. నిజానికి రాజమౌళి సోదరుడు నేను ఒకే కళాశాలలో విద్యనభ్యసించడం జరిగింది. మాకు సూపర్ సీనియర్ గా ఉండి విద్యార్థి నాయకుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ మమ్మల్ని కూడా విద్యారంగ సమస్యల పైన ఉద్యమబాటలో నడిపించారు. సామాన్యుడి స్థాయి నుండి నేడు ఆసామాన్యుడి స్థాయికి పట్టుదలతో ఎదిగాడు. ఈ సందర్భంలో తమ్ముళ్లుగా, అభిమానులుగా మేమంతా రాజమౌళి సోదరుడను భవిష్యత్ లో మరెన్నో గొప్ప,గొప్ప అవకాశాలు పొంది తెలుగు సినీపరిశ్రమలో అగ్రస్థాయికి ఎదిగి నేటి సమాజంలో ఉన్న ప్రతిఒక్క యువకుడికి ఆదర్శంగ నిలవాలని మనసార ఆ భగవంతుడను కోరుకుంటున్నాము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల ప్రతనిధులు రజని, భారతి, సరోజ, భవాని, ఉమాదేవి, సరళ, వసంత, శ్రావణి,సునీత,లక్ష్మి, మమత, పావని, నీరజ, సుమలత,గాయత్రి,చైతన్య,కీర్తన, స్పందన,సరిత మరియు రైతులు శివరామ్, రాఘవులు,బిక్షపతి, అంకూస్,రవీందర్,సురేష్, కృష్ణమూర్తి, శ్రీనివాస్,ఆనందం, వీరాస్వామి, వెంకటాద్రి, మధుకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

సంపాదకీయం...

# నాసిరకం చదువులు

మన దేశ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు ఎలా ఉన్నాయో వెల్లడించే అసర్-2023 నివేదిక బుధవారం వెలువడింది. గ్రామీణ ప్రాంతాల్లోని 14-18 ఏళ్ల మధ్య వయసు ఉన్న విద్యార్థులపై ఈ సర్వే జరిగింది. ఈ వయసు యువతీ యువకుల్లో 13.2 శాతం మంది చదువుకు దూరంగా ఉన్నారట! విద్యాభ్యాసం చేస్తున్న వారిలో మూడింట ఒక వంతు (33.7 శాతం) మంది జీవన భృతి కోసం బయట ఏదో ఒక పని చేయాల్సి వస్తోందిట !అందుతున్న చదువులోనూ నాణ్యతాప్రమాణాలు నాసిరకంగా ఉన్నాయని ఈ సర్వే గణాంకాలు చెబుతున్నాయి.



మాతృభాషలోని రెండో తరగతి పాఠాన్ని 26.4 శాతం మంది హైస్కూలు, కాలేజీ విద్యార్థులు చదవలేకపోతున్నారట! అయితే, ఇందులో అబ్బాయిల కన్నా అమ్మాయిల పరిజ్ఞానం కాస్త మెరుగ్గా ఉంది. మూడంకెల సంఖ్యను ఒక అంకెతో భాగించమని అడిగితే- నూటికి 57 మంది సరైన జవాబు రాబట్టలేకపోయారట! 'ఐ లైక్ టు రీడ్', 'షి హాజ్ మెనీ బుక్స్' వంటి చిన్న చిన్న ఆంగ్ల వాక్యాలను 62.7 శాతం మంది చదవలేకపోయారట! చదివిన వారిలోనూ 26.5 శాతం మంది వాటి అర్థమేమిటో సరిగ్గా చెప్పలేకపోయారట! నిత్య జీవితంలో తారసపడే సమయం లెక్కింపు, కొలతలు, శాతాలు వంటి గణింపూ తెలియని పిల్లలూ సగానికి పైగానే ఉన్నారట! అదే సమయంలో స్మార్టుఫోన్ల వినియోగం, సోషల్ మీడియాలో చురుగ్గా ఉండడం హెచ్చుగానే కనిపిస్తోంది.

30 వేల ఇళ్లల్లో సర్వే జరిపితే, సుమారు 27 వేల ఇళ్లల్లో స్మార్టుఫోన్లు ఉన్నాయి. 92 శాతం యువ విద్యార్థులు వాటిని వినియోగిస్తున్నారు. ఈ సంఖ్యలో అబ్బాయిలదే అత్యధిక భాగం.

ప్రథమ్ అనే సంస్థ 2005 నుంచి గ్రామీణ భారతంలో విద్యావ్యవస్థ తీరుతెన్నులను, విద్యార్థుల నైపుణ్యాలను అధ్యయనం చేస్తోంది. సంవత్సరం తప్పించి సంవత్సరం కొన్ని ప్రాథమిక పరిశీలనాంశాలను గీటురాళ్లుగా పెట్టుకొని విద్యార్థులను కలిసి మాట్లాడుతోంది. గతేడాది అక్టోబరులో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో, 1664 గ్రామాల్లో 17 భాగస్వామ్య సంస్థలతో కలిసి సర్వే నిర్వహించింది. ఐదేళ్ల క్రితం 2017లో చేసినట్టే 14-18 మధ్య వయస్కులపై పరిశీలనలు జరిపింది. తెలుగు రాష్ట్రాల్లో శ్రీకాకుళం, ఖమ్మం జిల్లాలను అధ్యయనానికి ఎంచుకొంది. అన్ని రాష్ట్రాల కన్నా కేరళ ప్రమాణాలు అనేక అంశాల్లో మెరుగ్గా నమోదయ్యాయి. విద్యారంగంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక శ్రద్ధ అధ్యయన ఫలితాల్లో ప్రతిబింబించింది.కానీ, చాలా రాష్ట్రాల్లో గ్రామీణ విద్యాప్రకాశం మసకబారి కనిపిస్తోంది. పదేళ్ల పాటు విద్యాభ్యాసం కొనసాగాక కూడా విద్యార్థుల్లో కనీస పఠన, గణన, దైనందిన వ్యవహార సామర్థ్యాలు కనపడడం లేదు. జీవన నైపుణ్యాలు అలవడాల్సిన దశలో ఉన్న విద్యార్థులకు సాధారణ తెలివిడిని కూడా మన విద్యావ్యవస్థ ఎందుకు ఇవ్వలేకపోతోంది? నోటిలెక్కలు కూడా చేత కాని నిస్సహాయ స్థితిలోకి వారిని నెట్టేస్తున్నది ఎవరు? కొన్ని దశాబ్దాలుగా ప్రయివేటు విద్యకు పెద్ద పీట వేసి, సర్కారు విద్యకు చెదలు పట్టించిన పాలకుల నిర్లక్ష్యమూ, నిర్వాచీతనమే ఇందుకు ప్రధాన కారణం. విద్యాసంస్థల్లో ఏళ్ల తరబడి ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయకపోవడం, నియమించినా కాంట్రాక్టు పోస్టులకే పరిమితం చేయడం, బోధనాపరమైన సదుపాయాలను సమకూర్చకపోవడం వంటివన్నీ విద్యా ప్రమాణాలు దిగజారిపోవటానికి దారి తీస్తున్నాయి. అన్ని వయసుల వారిలోనూ లెక్కించే, ప్రశ్నించే స్వభావాన్ని తార్కిక శక్తి పెంపొందిస్తుంది. మనిషి భాగస్వామ్యాన్ని, ఆలోచనలను శూన్యపరిచే 'ఏమీ చేయకపోయినా పర్లేదు' అన్న హీన సంస్కృతి ఇటీవల ప్రబలుతోంది. అన్నిటికీ స్మార్ట్‌ఫోన్ల వంటి సాంకేతిక ఉపకరణాల మీదనే ఆధారపడడం పెరుగుతోంది. కంప్యూటరు, స్మార్ట్‌ఫోన్ల వినియోగం గణనీయంగా పెరిగిందనిబీ వాటిలోనే సినిమాలు చూడడం, గేమ్స్ ఆడడం అంతటా అలముకొందని ఈసారి ప్రథమ్ సర్వే ప్రత్యేకంగా పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యమైన విద్యను అందించే బాధ్యతను చిత్తశుద్ధితో అమలు చేయాలి. నవ, యువ తరాల్లో తార్కికశక్తిని కొడిగట్టేలా మోహరిస్తున్న మత, మార్కెట్ మాయాజాలాలకు అడ్డుకట్ట వేయాలి. 'తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపొందించబడుతుంది' అన్న ఉత్తమ మాటకు ఉక్కు సంకల్పంతో కూడిన ఆచరణను జోడించాలి. అలా జరిగేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడం తల్లిదండ్రుల, మేధావుల, విద్యార్థి యువజన సంఘాల బాధ్యత.

# 2,840 విమానాలు.. 41 వేల పైలట్లు

## దేశీయ డిమాండ్‌పై ఎయిర్‌బస్ ఇండియా అంచనా

హైదరాబాద్,

భారత్‌లో వచ్చే 20 ఏండ్ల కాలంలో భారత్‌లో 2,840 నూతన విమానాలకు డిమాండ్ ఉంటుందని ఎయిర్‌బస్ ఇండియా అండ్ సౌత్ ఆసియా ప్రెసిడెంట్, ఎండీ రోమి మైలార్డ్ తెలిపారు. అలాగే 41 వేల మంది విమాన చోదకులు, 47 వేల మంది టెక్నికల్ స్టాఫ్ అవసరమవుతారని హైదరాబాద్‌లో జరుగుతున్న వింగ్స్ ఇండియా 2024 సదస్సులో చెప్పారు. ప్రస్తుతం భారత్ నుంచి ప్రతియేటా 750 మిలియన్ డాలర్ల ఆదాయం వస్తుండగా, వచ్చే దశాబ్దం తర్వాత ఇది రెండింతలు పెరిగి 1.5 బిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశాలు మెండుగావున్నాయన్నారు.గతేడాది ఎయిర్‌బస్‌కు ఇండియా నుంచి 750 విమానాల ఆర్డర్లు రాగా, వీటిలో 75 విమానాలను సరఫరా చేసింది. వీటిలో 41 ఇండిగోకు సరఫరా చేసిన సంస్థ..ఎయిర్ ఇండియాకు 19, విస్తారాకు 14, గోఫస్ట్‌కు ఒక్క సర్వీసును అందించింది. అంతర్జాతీయ విమానయాన రంగంలో భారత్ దూసుకుపోతున్నదని, అమెరికా, చైనాల తర్వాత మూడో అతిపెద్ద విమాన సేవలు అందిస్తున్న దేశంగా కొనసాగుతున్నదని చెప్పారు.

### 30 కోట్లకు ప్రయాణికులు: సింధియా

భారత్‌లో విమాన ప్రయాణికుల సంఖ్య నానాటికి పెరుగుతున్నారు. 2023లో 15.3 కోట్ల మంది దేశీయంగా ప్రయాణించగా, 2030 నాటికి ఈ సంఖ్య 30 కోట్లకు చేరుకునే అవకాశాలున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. హైదరాబాద్‌లో వింగ్స్ ఇండియా 2024ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడరు. విమాన ప్రయాణికులకు అనుగుణంగా విమానాశ్రయాలు, వాటర్‌డ్రోమ్స్‌ల సంఖ్యను 149 నుంచి 200కి పైగా పెంచడం జరిగిందని, దేశీయ విమానయాన రంగం ప్రతియేటా 10 శాతం నుంచి 15 శాతం వృద్ధి చెందుతున్నదన్నారు.విమానయాన రంగంలో ఒక్క ఉద్యోగ కల్పనతో పరోక్షంగా ఆరుగురికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్న మంత్రి.. అంతర్జాతీయంగా విమానయాన రంగం 6.1 శాతం వృద్ధిని నమోదు చేసుకుంటున్నదన్నారు. భారత్‌లో విమానాలు వాడేవారి సంఖ్య కేవలం 3 నుంచి 4 శాతం మధ్యలోనే ఉన్నదని, ఇది 10 శాతం నుంచి 15 శాతానికి పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే సరుకు రవాణాలో వృద్ధి 60 శాతంగా ఉండగా, అంతర్జాతీయ రూట్లలో 53 శాతంగా ఉందన్నారు.విమాన సర్వీసుల సంఖ్య 400 నుంచి 700కి పెరగగా, వచ్చే పదేండ్లలో ఈ సంఖ్య 2 వేలకు చేరుకునేదానిపై మంత్రి ధీమా వ్యక్తంచేశారు. ఇందుకోసం కొత్తగా మరో 50 విమానాశ్రయాలను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు.

# దేశీయ విమానయాన సంస్థలు విస్తరణ బాట

## జోరు మీదున్న దేశీయ విమానయాన సంస్థలు బోయింగ్, ఎయిర్‌బస్‌లకు భారీగా గిరాకీ గడిచిన ఏడాది కాలంలో 1,120 కొత్త ప్లేన్లకు ఆర్డర్లు

హైదరాబాద్,

దేశీయ విమానయాన సంస్థలు విస్తరణ బాట పట్టాయి. పెద్ద ఎత్తున కొత్త విమానాలకు ఆర్డర్లిస్తున్నాయి. దీంతో అటు బోయింగ్, ఇటు ఎయిర్‌బస్‌లకు గిరాకీ ఒక్కసారిగా పెరిగిపోయింది. కేవలం నెలల వ్యవధిలోనే ఏకంగా 1,120 ఆర్డర్లు అందుకున్నాయి మరి. ఆకాశ ఎయిర్ మొదలై రెండేండ్లు కూడా కాలేదు.. అప్పుడే మరో 150 కొత్త విమానాలు కావాలంటూ బోయింగ్‌తో ఒప్పందం చేసుకున్నది.హైదరాబాద్‌లో జరుగుతున్న వింగ్స్ ఇండియా 2024 సందర్భంగా ఆకాశ ఎయిర్ ఈ మేరకు ప్రకటించింది. 737 మ్యాక్స్ 10, 737 మ్యాక్స్ 8-200 జెట్స్‌కు ఆర్డర్ ఇచ్చినట్టు వివరించింది. ఇప్పటికే 2021లో 72 బోయింగ్ 737 మ్యాక్స్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కోసం, 2023 జూన్‌లో 4 బోయింగ్ 737 మ్యాక్స్ 8 ఎయిర్‌క్రాఫ్ట్‌ల కోసం ఆకాశ ఎయిర్ ఆర్డర్లు ఇచ్చింది.దీంతో మొత్తం ఆర్డర్లు 226కు చేరుకున్నట్టు సంస్థ వ్యవస్థాపక సీఈవో వినయ్ దూబే గురువారం తెలిపారు.ఇందులో 22 విమానాలను అందుకున్నామన్న ఆయన.. వచ్చే ఎనిమిదేండ్లలో మిగతా 204 విమానాలను పొందనున్నట్టు చెప్పారు. ఇక ఒకేసారి 150 విమానాల ఆర్డర్ ఇవ్వడంతో ఇప్పటిదాకా ప్రపంచ విమానయాన రంగంలో నమోదైన భారీ ఆర్డర్లలో తమది కూడా ఒకటైనట్టు దూబే పేర్కొన్నారు. కాగా, 2022 ఆగస్టు 7న ఆకాశ ఎయిర్ విమానయాన సేవలు మొదలైన విషయం తెలిసిందే.

### గత ఏడాది 970 విమానాల ఆర్డర్లు

ఎయిర్ ఇండియా, ఇండిగో సంస్థలు గత ఏడాది 970 విమానాల కోసం బోయింగ్‌కు, ఎయిర్‌బస్‌కు ఆర్డర్లిచ్చిన సంగతి విదితమే. కేంద్ర ప్రభుత్వం నుంచి టాటాలు సొంతం చేసుకున్న ఎయిర్ ఇండియా.. 470 కొత్త విమానాల ఆర్డర్లిచ్చింది. ఎయిర్‌బస్‌కు 250, బోయింగ్‌కు 220 విమానాలు కావాలంటూ నిరుడు ఫిబ్రవరిలో చెప్పింది. అలాగే గత ఏడాది జూన్‌లో భారతీయ విమానయాన దిగ్గజం ఇండిగో సైతం ఎయిర్‌బస్‌కు 500 నారో-బాడీ ప్లేన్ల తయారీకి ఆర్డర్ ఇచ్చింది.ఈ క్రమంలో ఇప్పుడు ఆకాశ ఎయిర్ 150 ప్లేన్ల ఆర్డర్.. మొత్తం 11 నెలల్లో భారతీయ విమానయాన సంస్థల నుంచి వెళ్లిన ఆర్డర్లను 1,120కి చేర్చింది. కాగా, ఇండిగోకు కొత్తగా అందాల్సిన విమానాల సంఖ్యే దాదాపు వెయ్యిగా ఉండటం గమనార్హం. ఇక నిరుడు మే నెల నుంచి విమానయాన సేవలకు దూరమైన గో ఫస్ట్ సంస్థ సైతం గతంలో 72 విమానాలకు ఆర్డర్ ఇచ్చింది. ఏదేమైనా వచ్చే కొన్నేండ్లలో దేశీయ విమానయాన సంస్థల్లోకి 1,600లకుపైగా కొత్త ఎయిర్‌క్రాఫ్ట్‌లు రానున్నాయి. ప్రస్తుతం దేశంలోని విమానయాన సంస్థలన్నింటికి కలిపి 730 ఎయిర్‌క్రాఫ్ట్‌లున్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న పౌర విమానయాన మార్కెట్లలో భారత్ కూడా ఒకటన్నది విదితమే.

### పైలెట్ శిక్షణ కేంద్రం..

టాటా గ్రూపునకు చెందిన ఎయిర్ ఇండియాతో కలిసి గురుగ్రామ్‌లో పైలెట్ల శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్టు ఎయిర్‌బస్ ప్రకటించింది. జాయింట్ వెంచర్‌లో ఏర్పాటు కానున్న ఈశిక్షణ కేంద్రంలో ఇరు సంస్థలకు సగం వాటా ఉండనున్నది. ఇప్పటికే జీఎమ్మార్ ఏరో టెక్నిక్‌తో కలిసి విమానాల నిర్వహణ, ఇంజినీరింగ్ శిక్షణ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. 3,300 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఈ సెంటర్‌లో 10 ఫుల్ ఫ్లైట్ సిమ్యులేటర్స్(ఎఫ్‌ఎఫ్ఎస్), ఫ్లైట్ శిక్షణ క్లాస్‌రూం నెలకొల్పబోతున్నది. వచ్చే ఏడాది తొలి నెలలోనే ఈ శిక్షణ కేంద్రం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నది. వచ్చే పదేండ్లలో కొత్తగా 5 వేల మంది పైలెట్లు అవసరం ఉంటుంది.



# మార్కెట్లకు హెచ్‌డీఎఫ్‌సీ దెబ్బ

## మరో 314 పాయింట్లు తగ్గిన సెన్సెక్స్

ముంబై,

రికార్డుస్థాయి నుంచి మొదలైన మార్కెట్ పతనం వరుసగా మూడోరోజైన గురువారం సైతం కొనసాగింది. బీఎస్ఈ సెన్సెక్స్ మరో 315 పాయింట్ల నష్టాన్ని మూటకట్టుకుని 71,187 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 110 పాయింట్లు కోల్పోయి 21,462 పాయింట్ల వద్ద నిలిచింది. ట్రేడింగ్ తొలిదశలో సెన్సెక్స్ 835 పాయింట్లు పతనమై 70,665 పాయింట్ల కనిష్ఠస్థాయిని తాకగా, నిఫ్టీ 286 పాయింట్లు పడిపోయి 21,285 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని చూసింది.అయితే మధ్యాహ్న సెషన్ తర్వాత రిలయన్స్, సన్‌ఫార్మా, ఎల్ అండ్ టీలతో పాటు కొన్ని ఐటీ షేర్లలో షార్ట్ కవరింగ్ జరగడంతో సూచీలు నష్టాల్ని పరిమితం చేసుకున్నాయి. మొత్తం మూడు రోజుల్లో సెన్సెక్స్ 2,141 పాయింట్లు, నిఫ్టీ 635 పాయింట్ల చొప్పున కోల్పోయాయి. ఇంట్రాడే కనిష్ఠ నుంచి సూచీలు కోలుకున్నా, బలహీన గ్లోబల్ సంకేతాల కారణంగా నష్టాలతో ముగిసాయని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.యూఎస్‌లో రిటైల్ అమ్మకాలు జోరుగా ఉన్నట్లు డాటా వెలువడటం, గ్లోబల్ బాండ్ ఈల్డ్స్ పెరగడంతో ఫెడ్ వడ్డీ రేట్లు త్వరితంగా తగ్గబోవన్నఅంచనాల్ని ఇన్వెస్టర్లు ఏర్పర్చుకుంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్లో కొన్ని రంగాల షేర్లను విక్రయించి, మరికొన్నింటిలో కొనుగోళ్లు జరుపుతున్నారని వివరించారు.

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ టాప్ లూజర్

కీలకమైన ప్రధాన షేర్లు లాభాల్లోకి మళ్లినప్పటికీ, సూచీల నష్టాల ముగింపునకు ప్రధాన కారణం త్రైమాసిక ఫలితాలతో ఇన్వెస్టర్లను నిరాశపర్చిన హెవీవెయిట్ షేరు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకే కావడం గమనార్హం. దాదాపు 15 శాతం వెయిటేజీ ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సెన్సెక్స్‌లో 305 పాయింట్లను నష్టపర్చింది. బుధవారం 8 శాతం తగ్గిన ఈ షేరు తాజాగా మరో 3.26 శాతం నష్టాన్ని చవిచూసింది. ఎన్టీపీసీ, ఏషియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్, టైటాన్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, నెస్లే, మారుతిలు 1-2 శాతం మధ్య క్షీణించాయి.మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, లార్సన్ అండ్ టూబ్రోలు 1-2 శాతం మేర పెరిగాయి. వివిధ రంగాల సూచీల్లో అధికంగా కన్జూమర్ డ్యూరబుల్స్ ఇండెక్స్ 2.07 శాతం తగ్గింది. యుటిలిటీస్ 1.70 శాతం, పవర్ 1.30 శాతం, ఫైనాన్షియల్ సర్వీసెస్ 0.82 శాతం చొప్పున క్షీణించాయి. ఎనర్జీ, హెల్త్‌కేర్, టెలికమ్యూనికేషన్స్, రియల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్ సూచీలు పెరిగాయి.

### కన్సాలిడేషన్‌కు అవకాశం

మూడు రోజుల్లో జరిగిన భారీ పతనం కారణంగా ఒకటి, రెండు రోజులు నిఫ్టీ పరిమితశ్రేణిలో కన్సాలిడేట్ కావచ్చని రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా అంచనా వేశారు. 21,700-21,850 స్థాయికి పెరిగితే అమ్మకాలు వెల్లువెత్తవచ్చని, నిఫ్టీకి తదుపరి కీలక మద్దతు 21,200 సమీపంలో ఉన్నదని విశ్లేషించారు.

### ఎఫ్‌పీఐల విక్రయాలు రూ.20వేల కోట్లు

వరుసగా రెండు రోజుల్లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) భారీగా రూ. 20,000 కోట్ల విలువైన షేర్లను నికరంగా విక్రయించారు. బుధవారం రూ. 10,578 కోట్లు వెనక్కు తీసుకున్న ఎఫ్‌పీఐలు గురువారం మరో రూ. 9,900 కోట్ల విలువైన షేర్లను ఆఫ్‌లోడ్ చేశారు.

# సంక్షేమ సంఘాలు అభివృద్ధిపై దృష్టి సారించాలి...వడ్డేపల్లి రాజేశ్వర్ రావు.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

సంక్షేమ సంఘాల నిర్వాహకులు స్థానికంగా జరిగే అభివృద్ధి విషయంలో దృష్టి సారించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సూచించారు. వివేకానందనగర్ లోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు స్వగృహంలో ఫతే నగర్ శివాలయం హట్స్ నూతన కార్యవర్గం సభ్యులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావుని శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు నర్సింహులు, సెక్రటరీ కుర్మయ్య, ఉపాధ్యక్షులు కృష్ణ, నర్సింహులు, బీజేపీ నియోజకవర్గ ఓబీసీ కో కన్వీనర్ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలి

**నాంపల్లి, అక్షత న్యూస్:**



మండలంలోని తుమ్మల పల్లి గ్రామ అంగన్వాడి సెంటర్ లో చింతపల్లి ప్రాజెక్టు పరిధిలో ని భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహిళా సాధికారత బాల్య విహాహల వలన కలిగే నష్టాలు లింగ నిర్ధారణ చేయడం నేరమనీ గర్భిణీ స్త్రీలు పోషక అహరం తీసుకోవాలని రక్త హీనత రాకుండా బలమైనరాగిజావా పౌష్టికాహారం తీసుకోవాలని చైల్డ్ హెల్ప్ లైన్ 1098,100,మహిళా భద్రత.181 గురించి అవగావన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సూపర్ వైసర్ శశికళ అంగన్వాడీ టీచర్ నాగ లక్ష్మి,ఏ ఎన్ ఏం విజయ,ఆశ వర్కర్ అనిత,అంగన్వాడీ ఆయా తల్లులు కిషోర బాలికలు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు అన్నాల హరీష్ రెడ్డికి అభినందనల వెలువ...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా రెండవసారి నియమితులైన సందర్భంగా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డిని కెపిహెచ్బి వేణుగోపాలస్వామి ఆలయం వద్ద బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షణపల్లి సూర్యరావు, హరీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. జనవరి 22వ తేదీన అయోధ్యలో జరగబోయే చారిత్రాత్మక ఘట్టం శ్రీ రామ మందిర ప్రారంభము మరియు శ్రీరామలల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగునున్న తరుణంలో ఆనాడు 1992లో సంపరివార్ పిలుపుమేరకు అయోధ్యలో జరిగిన కరసేవ కార్యక్రమంలో పాల్గొన్న కర సేవకులను గుర్తించి ఆనాడు వారు చేసిన త్యాగాన్ని గుర్తించి కెపిహెచ్బి లోని వేణుగోపాల స్వామి ఆలయం నందు బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి సమక్షంలో కర సేవకులు మహేష్ శ్రీనివాస్ రెడ్డి లను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్శనపల్లి సూర్యారావు సన్మానించారు. అనంతరం ప్రధాని మోడీ పిలుపుమేరకు ఆలయాలను పరిశుభ్రం చేయడం కార్యక్రమంలో భాగంగా కెపిహెచ్బి వేణుగోపాలస్వామి ఆలయం నందు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ఆలయానికి సంబంధించినటువంటి గోశాలలో సూర్యారావు కొద్ది సమయం కేటాయించి వాటి సంరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తలను, విషయాలను తెలుసుకుని వారి యొక్క అనుభవాలను గోశాల నిర్వాహకులతో పంచుకున్నారు, నెలారోజులకొరకు గోవులకు అయ్యే గ్రాసం ఖర్చు 20 వేల రూపాయలను వారికి చెల్లించి గోశాల నిర్వహణ చాలా బాగుందని వారిని అభినందించారు. ఇలాగే గోసేవ చేసుకునే భాగ్యం అందరికీ కల్పించాలని కోరారు,ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చౌదరి ధర్మారావు, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు,భూపాల్ రెడ్డి కూకట్ పల్లి బిజెపి నాయకులు ఈరంటి సాయికుమార్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ మీసా క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ మిర్యాలగూడ డివిజన్ క్యాలెండర్, 2024ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను తప్పకుండా ప్రభుత్వం అతి త్వరలో పరిష్కరిస్తుందని , ఉద్యోగుల పట్ల ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో ప్రభుత్వం పనిచేస్తుందని , ఉద్యోగుల క్షేమం, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయన్నారు.



కార్యక్రమంలో టీఎస్ మీసా రాష్ట్ర కార్యదర్శి నఫీస్ అహ్మద్, అధ్యక్షులు ఎంఎ జానీపాషా, కార్యదర్శి ఎండీ. అజీమొద్దిన్, సహాధ్యక్షులు నుస్రత్అలీ, వర్కింగ్ ప్రెసిడెంట్ దస్తగిర్, కోశాధికారి సమీర్ , మహమూద్అలి, అహ్మద్, కలీమ్, సబిహుద్దిన్ , అహ్మద్ హుస్సేన్, మొహమ్మద్ ఖాన్, అమీరుద్దిన్, హాజీ షరీఫ్, గులాం అహ్మద్, మాహబూబ్అలి, జాకీర్, యూసుఫ్, ఎజాజ్ అహ్మద్, అసీమ్ హుస్సేన్, మౌలానా, జమాల్, రిజ్వాన్, మెహ్రున్నిస , ఫెరోజ్, హఫీజ్ పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఘోర రోడ్డు ప్రమాదం







- వ్యక్తికి తీవ్ర గ్రామాలు
- మెరుగైన చికిత్స కోసం నల్లగొండ అసుపత్తికి తరలింపు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైనాయి. వివరాల్లోకి వెళ్లితే నల్లగొండ జిల్లా, నిడుమనూరు మండలం, రాజన్నగూడెం గ్రామానికి చెందిన పరమేశ్ తండ్రి రామయ్య అనే వ్యక్తి భువనగిరి నుండి నల్లగొండ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం టీస్ 05ఈజెడ్ 5081 నెంబర్ బైక్ పై వెళుతుండగా హెచ్ ఆర్ 66 సి 7877 నెంబర్ గల కంటైనర్ లారీ రామన్నపేట మండల కేంద్రంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా డీ కొట్టడం తో బైక్ పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానిక ఏరియా ఆసుపత్రి కి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అయోధ్యకు కానుకల వెల్లువ అఫ్ఘాన్ కుబా నది నుంచి నీరు కాశ్మీర్ నుంచి కుంకుమపువ్వు

**అయోధ్య,**

అయోధ్య రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి సమయం దగ్గర పడుతున్న తరుణంలో... రామ మందిరానికి కానుకలు వెల్లువెత్తుతున్నాయి. పొరుగదేశం ఆఫ్ఘనిస్థాన్ నుంచి అయోధ్యకు ఒక ప్రత్యేకమైన కానుకను పంపించారు. ఈ విషయాన్ని విశ్వహిందూ పరిషత్ ప్రెసిడెంట్ అలోక్ కుమార్ వెల్లడించారు. ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లో ప్రవహించే కుబా నదిలోని నీటిని పంపించారని... ఆ నీటిని కానుకగా స్వీకరించామని తెలిపారు. శ్రీరాముడి అభిషేకం కోసం ఈ నీటిని పంపించారని చెప్పారు. కశ్మీర్ నుంచి కూడా ప్రత్యేక కానుక వచ్చిందని అలోక్ కుమార్ చెప్పారు. కశ్మీర్ కు చెందిన ముస్లిం సోదరులు, సోదరీమణులు తనను కలిశారని... రామ మందిర నిర్మాణంపై ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన రెండు కిలోల స్వచ్ఛమైన కుంకుమను అందజేశారని అలోక్ కుమార్ చెప్పారు. మన మతాలు వేరైనా... మన పూర్వీకులు ఒకరేనని వారు అన్నారని తెలిపారు. తాము అత్యంత ఎక్కువ అభిమానించే పూర్వీకుల్లో రాముడు ఒకరని కశ్మీర్ నుంచి వచ్చిన వారు తనతో అన్నారని చెప్పారు. తమిళనాడుకు చెందిన చేనేత కార్మికులు ప్రత్యేకంగా తయారు చేసిన పట్టు వస్త్రాలను రామ మందిరానికి పంపించారని తెలిపారు. నేపాల్ నుంచి కూడా కానుకలు వచ్చాయని చెప్పారు. ఈ కానుకలన్నింటినీ తాను రామ జన్మభూమి ట్రస్ట్ కు అందజేస్తానని చెప్పారు. రాముడి కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా కానుకలు వస్తుండటం సంతోషంగా ఉందని చెప్పారు. రాముడికి సేవ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. రాముడి పూజలో తాను కూడా కూర్చుంటానని అలోక్ కుమార్ చెప్పారు.

## తెలంగాణ ఉద్యమకారుడి విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**అక్షిత న్యూస్ రాయపర్తి**

తెలంగాణ ఉద్యమకారుడు టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు తాళ్లపల్లి నరసయ్య గౌడ్ విగ్రహాన్ని ఈరోజు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి నరసయ్య గౌడ్ స్వగ్రామం ఆర్ఆర్ కాలనీ శివరామపురంలో ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నరసయ్య గౌడ్ తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్ర టిఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు



ఈ కార్యక్రమంలో నరసయ్య గౌడ్ కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహ నాయక్ రాయపర్తి ఎంపీపీ అనిమిరెడ్డి జెడ్పిటిసి రవికుమార్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఏం కావాలో తెలుసుకునే ప్రయత్నం

## ప్రజాపాలన దరఖాస్తులను అందుకే తీసుకుంటున్నాం

## కలెక్టరేట్‌లో అభివృద్ధి పనులపై మంత్రుల సమీక్ష

**హనుమకొండ,**

ప్రజలకు ఏం కావాలో తెలుసుకునేందుకే ప్రజాపాలన దరఖాస్తులను తీసుకున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారీగా చర్చించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో కలసి కలెక్టరేట్‌లో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రాజెక్టులపై చర్చించామన్నారు. ప్రభుత్వ హామీలు, వాటి స్టేటస్‌పై అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ప్రధానంగా ఇరిగేషన్‌పై దృష్టి సారించామన్నారు. డబుల్ బెడ్రూం స్కీమ్ సంబంధించి భారీగా బిల్స్ పెండింగ్ ఉన్నాయన్నారు. మిషన్ భగీరథ, ఇరిగేషన్ ప్రాజెక్టులను ఎలా పూర్తి చేయాలో అధికారులతో చర్చించా మన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా సంక్షేమ పతకాలు అందజేస్తామన్నారు. రూ.75కోట్లు మేడారం జాతరకు కేటాయించామన్నారు. మరో రూ.35కోట్ల నిధులు విడుదల చేస్తామని చెప్పారు. రాబోయే బడ్జెట్‌లో వరంగల్ జిల్లాకి ఏం కావాలో పొందుపరుస్తామన్నారు. గత ప్రభుత్వంలో 59జీవో ద్వారా ఆక్రమించుకున్న భూములను పేదలకు ఇస్తామన్నారు. ఇందిరమ్మరాజ్యంలో ప్రజలకు ఏం కావాలో వాటి సాధనకు పనిచేస్తామన్నారు. కాళోజీ కళాక్షేత్రాన్ని సాధ్యమైనంత త్వరలో కాళోజీ క్షేత్రాన్ని పూర్తి చేస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తి చేసి.. ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ప్రభుత్వ భూమి ఒక్క గజం కూడా వదలమన్నారు. ఎవరు ఆక్రమించినా వెనక్కి తీసుకుంటామన్నారు. మరో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజల కోసం పని చేస్తేనే పరిపాలనకు అర్థమన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొని తీర్చడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గాల్లో వందల కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. వాటికి నిధులు సమకూర్చడం భారంగా మారిందని, ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ప్రజల కోసం అధికారులు పనిచేయాలని, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రాజీపడొద్దని అధికారులకు సూచించామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ఇరిగేషన్‌పై మేజర్‌గా, డబుల్ బెడ్రూం ఇళ్ల పరిస్థితిపై కూడా చర్చించామన్నారు. మేడారం మహాజాతరకు 105కోట్లు ఇస్తున్నామన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వానిది ఆర్భటాలు మాత్రమేనని.. వ్యక్తిగత లాభం కోసమే పనులు చేశారని మండిపడ్డారు. నాడు మంత్రులకు కూడా గౌరవం లేదన్నారు. భూ కబ్జాలపై చర్చించినట్లు చెప్పారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం కాకుండా చూస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. వెయ్యి పశువులను తిన్న రాబంధు నీతి కథలు చెప్పినట్టు కేటీఆర్ వ్యవహారం ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లకు నిధులు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం గోష పెట్టిందన్నారు. కేటీఆర్ ఇప్పుడు సర్పంచ్‌ల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వం సర్పంచ్‌లను వేధించిందన్నారు. నిధులు మంజూరు చేయకపోవడంతో సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. త్వరలోనే సర్పంచ్‌లకు రావాల్సిన నిధులన్నీ విడుదల చేస్తామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రింగ్‌రోడ్డు

## వివిధ శాఖలకు బడ్జెట్ కేటాయింపులపై సమీక్ష

## వార్షిక బడ్జెట్ సన్నాహక సమావేశాల్లో భట్టి వెల్లడి

**హైదరాబాద్,**



భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ఉండాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు అధికారులకు సూచించారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన 2024-25 వార్షిక బడ్జెట్ సన్నాహక సమావేశం లో వివిధ రోడ్లు, భవనాలు, రైల్వే బ్రిడ్జిలు, సినిమా పరిశ్రమకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల ప్రతిపాదనలపై ఆ శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. ఇష్టం వచ్చినట్టుగా కాకుండా క్రమ పద్ధతిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆమోదయోగ్యంగా ఉండే విధంగా అలైన్‌మెంట్ ఉండాలని సూచించారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భూసేకరణకు బ్జడెట్ లో నిధులు కేటాయించాలని, నల్గొండ, హైదరాబాద్ లో కలెక్టరేట్ల నిర్మాణాలు చేపట్టడం, రాష్ట్రంలో ఆర్వోబీలు, ఆర్ యూబీలు, వీయూబీ బ్రిడ్జ్ ల నిర్మాణానికి రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన నిధులు కేటాయించాలని అధికారులకు ఆదేశించారు. సినిమాటోగ్రఫీ అంశంపై జరిగిన చర్చలో సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కేటాయించిన భూములను కాపాడాలని అధికారులను ఆదేశించారు. సామాజిక బాధ్యతలో భాగంగా డ్రగ్స్ వంటి మహమ్మారి వ్యసనాల వ్యతిరేక ప్రచారంలో సినిమా సెలబ్రిటీలు పాల్గొనే విధంగా ఒప్పించే ప్రయత్నం చేయాలని తెలిపారు. నంది అవార్డు(ఔజీనిటతి ంలిజీసటబ) లపై క్యాబినెట్ లో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సినిమా టికెట్ల కంటే థియేటర్‌లో అమ్మే చిరుతిళ్లకు వందరేట్లు వసూళ్లకు పాల్పడుతున్నారని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. చిత్రపురి కాలనీలో ఎ÷-లాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగినట్టు ఆరోపణలున్నాయని వాటిపై తగిన సమయంలో నిర్ణయం తీసుకుందామని తెలిపారు.



## కాళోజీ కళాక్షేత్రం పనులు త్వరగా పూర్తి చేయాలి మంత్రి శ్రీనివాస్ రెడ్డి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ: కాళోజి కళాక్షేత్రం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారుహనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజి కళాక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు శనివారం సాయంత్రం పరిశీలించారు. కళా క్షేత్రంలో నిర్మిస్తున్న ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం ను మంత్రులు పరిశీలించారు. నిర్మాణ పనులను గురించి కుడా, ఇతర అధికారులు మంత్రులకు వివరించారు. కాలేజీ కళాక్షత్రానికి సంబంధించిన మ్యాపును మంత్రులు పరిశీలించారు. కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రుల వెంట ప్రభుత్వ విప్ రామ్ చంద్రనాయక్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, కుడా అధికారులు అజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.అనంతరం వరంగల్ లోని రాం కి బిల్డర్స్ హౌసింగ్ బోర్డ్ కు కేటాయించిన ఫ్లాట్స్ లను మంత్రులు పరిశీలించారు. 1 బి హెచ్ కె గల 102 ఫ్లాట్స్ లను త్వరలో ఓపెన్ ఏక్షన్ నిర్వహిస్తామని వారు అన్నారు.అంతకు ముందు ఉదయం హనుమకొండ జిల్లా పరిధిలోని రాంపూర్ శివారులో ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సర్కిల్ వద్ద హైదరాబాద్ భూపాలపట్నం జాతీయ రహదారి లో వరంగల్ కు వచ్చే రోడ్డు మార్గం రూట్ సరిగా లేదనే ప్రజల అభిప్రాయం మేరకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ అధికారులతో కలిసి శనివారం ఉదయం పరిశీలించారు. వరంగల్ రోడ్డు మార్గం తెలియక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారనే ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తుండడంతో మంత్రులు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలోని జాతీయ రహదారి ప్రాంతాన్ని పరిశీలించారు. వాటికి సంబంధించిన మ్యాపును పరిశీలించారు. వరంగల్ కు వచ్చే రోడ్డు మార్గం సరిగ్గా లేకపోవడంతో లోపాలను సవరించేందుకు సమగ్ర వివరాలతో నివేదికను సిద్ధం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేషనల్ హైవే అథారిటీ అధికారులకు, కుడా అధికారులను ఆదేశించారు. సరైన విధంగా ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాన్ని అధికారులు చూడాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, %తీ ఖఅఎ ఎ% ఎస్ఈ నాగేంద్ర రావు , నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వరంగల్ విభాగం ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి, కుడా పిఓ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26 న జిల్లా కేంద్రాలలో జరిగే ట్రాక్టర్ వాహనాల ర్యాలీలను జయప్రదం చేయాలి




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ ధీరావత్ మోహన్ నాయక్ అధ్యక్షతన యాద్గర్ పల్లి గ్రామంలో జరిగింది.ఈ సమావేశంలో ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 26 వ తేదీన జిల్లా కేంద్రాలలో జరిగే ట్రాక్టర్ వాహనాల ర్యాలీలను జయప్రదం చేయాలన్నారు. ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్ సమ్మెను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య పెరుగుతుందన్నారు. మనదేశంలో 80 కోట్ల మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగున మగ్గిపోతున్నా కేంద్రపాలకులు ఏమీ పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. రైతులకు ఆర్థిక సాయం కల్పించే ఉద్దేశంతో 2022 లో ఆర్థిక మంత్రి 20 లక్షల కోట్లతో ప్రకటించిన ఆర్థిక ప్యాకేజీలో వ్యవసాయ రంగానికి 4 లక్షల కోట్ల కేటాయింపు చూపారు.లక్ష కోట్లతో గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయానికి ప్రాథమిక వనరులు కల్పిస్తామని ప్రకటించారు కానీ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా వ్యయం చేయలేదు.14.57 కోట్ల రైతు కుటుంబాలు ఉండగా కిసాన్ సమ్మన్, 4 శాతం వడ్డీ మాఫీ పీఎం ఫసల్ బీమా క్రిషి సించాయి యోజన పాలు చేపల ఉత్పత్తికి నిధులు కేటాయించి రైతులకు రెట్టింపు ఆదాయం 2025 నాటికి కల్పిస్తామని ప్రధాని మోడీ ప్రకటించారు. ఇవిగాక జీవనజ్యోతి భీమా,క్రిష్టోన్నతి (రెండవ హరిత విప్లవం) సాయిల్ హెల్త్ కార్డులు గొర్రెలు హార్టికల్చర్ పంటల పెంపకంతో పాటు పదివేల ఎఫ్.పి.ఓల రైతుల ఉత్పత్తి సంస్థలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కేంద్రం తెచ్చిన 3 వ్యవసాయ నల్ల చట్టాల ఉపసంహరణ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చ కు ప్రధాన మంత్రి ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు పరచలేదు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కొద్ది గొప్పో ఉపాధి దొరుకుతుంది అంటే అది ప్రజా పోరాటాలతో పాటు పార్లమెంటులో ఉన్న వామపక్ష పార్టీల వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకం వల్లనే. ఈ పథకాన్ని కూడా ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర పండుతుందన్నారు.కూలీలకు జీవనాధారంగా ఉన్న ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తగ్గించిందన్నారు. ఈ ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరింప చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తుందన్నారు. ప్రతి వ్యక్తికి 200 రోజులు పని 600 రూపాయలు రోజువారి వేతనం ఇవ్వాలని %వీజూ×(ఖ%) డిమాండ్ చేస్తుందన్నారు జనవరి 25వ తారీఖున హైదరాబాదులో ఓంకార్ భవన్ లో జరిగే బహుజన లెఫ్ట్ ఫ్రంట్ 6వ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని దళిత బహుజనులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మస్కుల సైదమ్మ నల్గొండ జిల్లా నాయకులు గోపి కాశి కిరణ్ వీరన్న ఆశీర్వాదం జ్యోతి సందీప్ భరత్ పాల్గొన్నారు.




# కేంద్ర విష వలయంలో దేశ రైతాంగం

**స్వాతంత్ర్యానంతరం మన దేశాన్ని కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏండ్లు పాలించింది. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) దేశాన్ని కొన్నేండ్లు పాలించింది. ఈ రెండు జాతీయ పార్టీలే భారతదేశాన్ని 'నువ్వా.. నేనా..' అన్నట్టుగా విభజించుకొని మరీ పాలిస్తున్నాయి. అయితే అధికారం కోసం మాత్రమే ఆరాటపడే ఈ రెండు జాతీయ పార్టీలు ఇన్నేండ్లయినా దేశంలో వ్యవసాయరంగ అభివృద్ధి దిశగా నిర్ణయాలు తీసుకోకపోవడం శోచనీయం. రైతు సంక్షేమం దిశగా విధి విధానాలు రూపొందించకపోవడం విడ్డూరం. దేశంలో మరో రెండు, మూడు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. ఎప్పటిలాగే ఈ ఎన్నికల్లోనూ లబ్ధిపొంది అధికారాన్ని చేజిక్కించుకోవాలని జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు తహతహలాడుతున్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్‌లో జాతీయ సమావేశం నిర్వహించింది. హైదరాబాద్‌లో బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. కనీసం ఈ సమావేశాల్లోనైనా ఈ రెండు జాతీయ పార్టీలు వ్యవసాయరం గాభివృద్ధిపై, రైతుల సంక్షేమం గురించి ఒక్క నిమిషం కూడా చర్చించకపో వడం ఈ పార్టీలకు రైతుల పట్ల, దేశ వ్యవసాయ రంగం పట్ల ఉన్న వ్యతిరేకతను తెలియజేస్తున్నది. దేశంలో వ్యవసాయ రంగాభివృద్ధి, రైతుల సంక్షేమం, కనీస మద్దతు ధర పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధి విధానాలపై ఇటీవల ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ల చైర్మన్ చెంగల్‌రెడ్డితో సమగ్రంగా చర్చించాను. నాకు, ఆయనకు మధ్య జరిగిన చర్చను మీ ముందుకు తెచ్చే ప్రయత్నమే ఈ వ్యాసం.**



దేశవ్యాప్తంగా సాగు పరిస్థితి సన్నగిల్లింది. వ్యవసాయ రంగం చిన్నాభిన్నమైంది. వ్యవసాయం అంటే చాలు రైతులు వెనుకడుగు వేస్తున్నారు. అన్నదాతలు సాగు చేసేందుకు భయపడుతున్నారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో పంటలు పండించటం నిలిపివేశారు. వ్యవసాయం చేస్తున్న కొందరు రైతులు సాగు లాభసాటిగా లేదంటూ పెదవి విరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వమేమో మద్దతు ధర ప్రకటిస్తున్నామని గొప్పలకు పోతున్నది. దేశంలోని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలేమో రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేస్తున్నామంటున్నాయి. అయినా రైతులు ఎందుకు సంతోషంగా లేరు. వ్యవసాయం ఎందుకు లాభసాటిగా ఉండటం లేదు? ఈ ప్రశ్నకు జవాబు రైతులకు తెలియదు! మేధావులకు అర్థం కాదు! కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవు!దేశానికి ఏటా ఎంతమంది డాక్టర్లు, ఎంతమంది ఇంజినీర్లు కావాలో ప్రభుత్వాలు, వర్సిటీలు నిర్ణయిస్తాయి. దవాఖానలు, హోటళ్లు, సిమెంట్, స్టీల్ పరిశ్రమల యజమానులు అవసరం మేరకు ఏర్పాటు చేసుకుంటారు. కానీ, మన దేశంలో ఏ పంట ఎంత పండించాలి?ఎంత నిల్వ చేయాలి? ఎంతమేరకు పరిశ్రమలకు వాడాలి ? ఎంత ఎగుమతి చేయాలి? తదితర అంశాల గురించి నేటివరకూ ఎటువంటి ప్రాతిపదిక లేదు. వ్యవసాయ ఉత్పత్తి, ప్రణాళికలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోవడమే దీనికి ప్రధాన కారణం.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వ్యవసాయాభివృద్ధి, రైతుల సంక్షేమం అంటే రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని అందరి అభిప్రాయం. రాష్ట్ర ప్రభుత్వాలు పంట పండించేందుకు అవసరమైన నీరు, కరెంటు, రుణాలు, విత్తనాలు, సదుపాయాలు కల్పించాలి. ఇటువంటి వసతులు కల్పించిన తెలంగాణ తొలి ప్రభుత్వం తన బాధ్యతను సంపూర్ణంగా నెరవేర్చింది.వ్యవసాయరంగంపై ఆధారపడిన దేశం మనది. అందుకే ఆ రంగాన్ని కాపాడుకునేటందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక ప్రాజెక్టులు నిర్మించి రైతులకు సాగునీరు అందుబాటులోకి తీసుకువచ్చారు. రైతులకు 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్తునందించారు. గతంలో ఏ కేంద్ర ప్రభుత్వం కానీ, దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కానీ ప్రవేశపెట్టని విధంగా ఒక బృహత్తర 'రైతుబంధు' పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం చేశారు. తక్కువ ధరకే ఎరువులను అందుబాటులోకి తీసుకువచ్చి రాష్ట్రంలో ఉన్న ఎరువుల కొరతను తీర్చారు. రైతులకు సకాలంలో ఎరువులను అందించారు. కనీస వడ్డీతో రైతులకు బ్యాంకు రుణాలందించారు. దీంతో తెలంగాణ రైతులు వ్యవసాయం వైపు మొగ్గు చూపారు. తెలంగాణ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వలసలుపోయిన రైతులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రాష్ట్రానికి వాపస్ వచ్చారు. కానీ, గత నెల రోజుల కాంగ్రెస్ పాలనను పరిగణనలోకి తీసుకున్నట్టయితే రాష్ట్రంలో వ్యవసాయ పరిస్థితులు తారుమారయ్యాయి. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో 'రైతుబంధు' డబ్బులు జమకాకపోవడమే దీనికి తాజా ఉదాహరణ. ఒక్క తెలంగాణ అనే కాదు, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతికూల నిర్ణయాల వల్ల దేశవ్యాప్తంగా రైతుల పరిస్థితి డోలాయమానంలో చిక్కుకున్నది.రైతు పండించిన పంటకు అధిక ధర రావటానికి, నాణ్యత పెంచడానికి, ఎగుమతి చేయటానికి అవసరమైన చర్యలు తీసుకోవటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. మొదటి నుంచి కేంద్ర ప్రభుత్వాలు అనేక రైతు వ్యతిరేక విధానాలను రూపొందించి వ్యవసాయ ఉత్పత్తులు అంతర్జాతీయ స్థాయికి చేరకుండా అడ్డుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం రైతులను అణగదొక్కడానికి విధానాలు రూపొందించి వ్యవసాయాభివృద్ధిని అడ్డుకుంటున్నదనే విషయం చాలా మందికి తెలియదు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయిస్తుంది కానీ, అది శాస్త్రీయ పద్ధతిలో ఉండదు. ధరల నిర్ణయ కమిటీకి స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వాలని 30 ఏండ్ల నుంచి చేస్తున్న ప్రయత్నాన్ని కాంగ్రెస్ బీజేపీ ప్రభుత్వాలు అడ్డుకున్నాయి. పురుగుమందుల ధరలను అదుపు చేయటానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించలేదు. వీటిపై 18 శాతం పన్ను విధించింది. డీజిల్ ధర 100 శాతం పెంచింది. దీర్ఘకాలిక ఎగుమతులకు విధానాన్ని రూపొందించలేదు. ప్రస్తుతం దేశంలో 10 కోట్ల టన్నుల గోధుమలున్నా ఎగుమతిపై నిరంతరం అభ్యంతరాలు తెలియజేస్తూ ఆంక్షలు విధిస్తున్నది. జన్యుమార్పిడి పంటలను భారత రైతులకు అందుబాటులోకి తీసుకురావడం లేదు. అమెరికా, బ్రెజిల్ తదితర దేశాల్లో రైతులు పండించిన, జన్యుమార్పిడి సోయా తదితర పంటల దిగుమతులకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.భారత ప్రభుత్వం పప్పు దినుసుల దిగుమతులకు ఆఫ్రికా దేశాలతో దీర్ఘకాలిక ఒప్పందం చేసుకున్నది. బియ్యం, గోధుమలు, తదితర పంటలను ఎగుమతి చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రణాళికలను రచించకపోవటం గమనార్హం. రక్షణ, ఆరోగ్య, రవాణా, తదితర రంగాల్లో అంతర్జాతీయ పరిశ్రమలకు కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. కానీ, వ్యవసాయ రంగంలో ఇతర దేశాల్లో అందుబాటులో ఉన్న ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత రైతులకు అందుబాటులోకి రానీయకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం బాధాకరం.గత ప్రభుత్వాలు చేసిన ఈ లోపాల వల్ల ఉత్పత్తి అంతర్జాతీయ స్థాయిలో లేదు. నాణ్యతలో అనేక లోపాలున్నాయి. వ్యవసాయాన్ని అంతర్జాతీయంగా పెంచడానికి అవసరమైన సాంకేతిక విజ్ఞానాన్ని, పరికరాలను రైతులకు అందుబాటులో ఉంచడానికి గత 30 ఏండ్లలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇందుకు ప్రధాన కారణాలేమంటే జాతీయ పార్టీల నాయకత్వానికి వ్యవసాయ అభివృద్ధి, రైతుల సమస్యల పట్ల అవగాహన లేకపోవడమే. కేంద్ర ప్రభుత్వ ఎగుమతి, దిగుమతుల విధానాలను దేశంలో ఉన్న పారిశ్రామికవేత్తలు ప్రభావితం చేస్తారు. దీనికి నిదర్శనం చక్కెర ఎగుమతి, దిగుమతులు, నూనె దిగుమతుల విధానాలు.ప్రస్తుతం అధికంగాఉత్పత్తి చేసి పతనమవుతున్న రైతుల సమస్యలను పరిష్కరించాలంటే దేశంలో పంటల వారీగా ప్రణాళికలు తయారుచేయాలి. ఈ ప్రణాళికలు జిల్లాలు, రాష్ట్రాల వారీగా, దేశ స్థాయిలో తయారుచేసి అమలుచేయాల్సిన అవసరం ఉన్నది. వీటిని రూపొందించటంలో శాస్త్రవేత్తలు, పరిశ్రమల ఎగుమతిదారులతో కలిసి చర్చించాలి. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లు ఇలాంటి ప్రణాళికలు తయారుచేసి అమలుచేస్తాయనే నమ్మకం దేశంలోని ఏ ఒక్క రైతుకూ లేదు. ప్రాంతీయ పార్టీలు వ్యవసాయ కేంద్రీకృత ఆర్థిక విధానాన్ని రూపొందించగలిగితే.. తప్పకుండా దేశంలో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుంది. ఇలాంటి ప్రణాళిక రాజకీయంగా ప్రాంతీయ పార్టీల మధ్య ఐక్యతను పెంచేందుకు కూడా ఉపయోగపడుతుంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## అప్పుడు కన్నీళ్లు ఆగలేదు

ఇటీవల విడుదలైన 'యానిమల్' చిత్రంలో సంప్రదాయ గృహిణి గీతాంజలి పాత్రలో చక్కటి అభినయంతో ప్రేక్షకుల్ని మెప్పించింది కన్నడ సోయగం రష్మిక మందన్న. హీరో రణభీర్‌కపూర్‌తో పోటాపోటీగా ఆమె నటన సాగిందని ప్రశంసలొచ్చాయి. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా షూటింగ్ తాలూకు అనుభవాలను పంచుకుంది రష్మిక మందన్న. సినిమాల విషయంలో దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా విజన్ చూసి షాకయ్యానని, రణభీర్‌కపూర్‌ను కొట్టే సన్నివేశం సవాలుగా అనిపించిందని చెప్పింది. ఆమె మాట్లాడుతూ 'ఒకే ఒక్క టేక్‌లో ఆ సీన్ పూర్తి చేశాం. ఆ సన్నివేశంలో భావోద్వేగాలు బలంగా పండాలని దర్శకుడు సందీప్ రెడ్డి చెప్పారు. చాలా సహజంగా సీన్ రావాలన్నారు. రణభీర్‌ను బాగా కోప్పడుతూ చెంపపై గట్టిగా కొట్టాను. షాట్ ఓకే అని చెప్పినా నా కన్నీళ్లు ఆగలేదు. అంతలా ఆ సీన్‌లో ఇన్‌వాల్వ్ అయ్యాను' అని చెప్పింది. 'పుష్ప-2' చిత్రం కూడా అద్భుతంగా రూపుదిద్దుకుంటున్నదని, తన పాత్ర మొదటిభాగం కంటే చాలా ఉన్నతంగా ఉంటుందని రష్మిక మందన్న పేర్కొంది.



## విజయానికి కలెక్షన్లే సాక్ష్యం

మహేష్‌బాబు కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందిన 'గుంటూరు కారం' చిత్రం సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. తొలివారంలో ఈ చిత్రం 212కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ 'విడుదలైన రోజు ఉదయం కొందరు సోషల్‌మీడియా ద్వారా మా సినిమాపై దుష్ప్రచారం చేసి ప్రేక్షకులను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేశారు. కానీ ఫ్యామిలీ ఆడియెన్స్ రాకతో సాయంత్రానికి టాక్ మొత్తం మారిపోయింది. ఈ సినిమా విజయానికి తొలివారంలో సాధించిన వసూళ్లే సాక్ష్యం. ఇందులో తల్లీకొడుకుల సెంటిమెంట్ బాగా ఆకట్టుకుంటున్నది. అందుకే ఆ స్థాయి కలెక్షన్స్ వస్తున్నాయి' అన్నారు. కొందరు కావాలనే తమ సినిమాను టార్గెట్ చేశారని, నెగెటివ్ రివ్యూలు సినిమా విజయంపై ఏమాత్రం ప్రభావం చూపలేదని నాగవంశీ తెలిపారు. 'టైటిల్ చూసి ఇదొక పక్కా మాస్ సినిమా అనే భావన కొంతమందిలో కలిగింది. ఫ్యామిలీ సినిమా అనే విషయాన్ని ప్రేక్షకుల్లోకి బలంగా తీసుకెళ్లలేకపోయాం.





## సరికొత్త పోజులతో దిల్‌ఖుష్ చేస్తున్న రుహానీ శర్మ..

## మమ్మల్ని క్షమించండి

అగ్ర కథానాయిక నయనతార ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'అన్నపూరణి'. నీలేష్ కృష్ణ దర్శకత్వం వహించారు. గత డిసెంబర్ 29న ఓటీటీలో స్ట్రీమింగ్ అయిన ఈ సినిమా ఇటీవల వివాదాస్పదమైంది. 'అన్నపూరణి' నయనతార 75వ సినిమా. 'ది గాడెస్ ఆఫ్ ఫుడ్' అనేది ఈ చిత్రానికి ఉప శీర్షిక. సంప్రదాయ కుటుంబంలో పుట్టిన అమ్మాయి చెఫ్‌గా ఎదగాలనే తన కలను ఎలా సాకారం చేసుకుంది? అనే కథాంశంతో ఈ సినిమాను రూపొందించారు. ఇటీవల నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కాగా, ఇందులో కొన్ని సన్నివేశాలు మత విశ్వాసాలను దెబ్బతీసేలా ఉన్నాయంటూ అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో ఈ చిత్రాన్ని ఓటీటీ నుంచి తొలగించారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలపై నయనతార స్పందించారు.



## యథార్థ సంఘటనల 'మట్కా'

హీరో వరుణ్ తేజ్ 'మట్కా' అనే సినిమాతో పాన్ ఇండియాలో అరంగేట్రం చేస్తున్నారు. 'పలాస 1978', 'శ్రీదేవి సోడా సెంటర్' ఫేమ్ కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. హైదరాబాద్‌లో వేసిన ఓ భారీ సెట్‌లో ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. శుక్రవారం వరుణ్ తేజ్‌కు పుట్టిన రోజు సందర్భంగా 'మట్కా' ఓపెనింగ్ బ్రాకెట్ వీడియోను విడుదల చేశారు. 1958-1982 మధ్య జరిగిన సంచలన యథార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిస్తున్న కథ ఇది. నోరా ఫతేహీ, మీనాక్షి చౌదరి హీరోయిన్స్. నవీన్ చంద్ర, కన్నడ కిశోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రానికి డీవోపీ: ఏ కిశోర్ కుమార్, సంగీతం: జీవీ ప్రకాశ్ కుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కరుణ కుమార్.

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, ఎన్ ఎస్ యు గ్రామ శాఖ అధ్యక్షులు కర్రే మధు.



**చిన్నకోడూర్ , జనవరి20 అక్షిత న్యూస్:**

చిన్నకోడూరు మండలం రామునిపట్ల గ్రామంలో కర్రే పెద్ద బుచ్చయ్య మల్లవ్వ జ్ఞాపకార్థం ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, యు.ఎన్.ఎస్.ఐ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రె మధు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటమి అనేది సహజమే ఆటపాటలతోనే ఆరోగ్యంగా ఉండాలి. ఉన్నత స్థాయి చదువులు చదివి ఆకాశం ఎత్తు ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోల్లం కుమార్, మాజీ సర్పంచ్ బొల్లం చంద్రం, కుటుంబ సభ్యులు రూబెన్,ఎల్లయ్య ,మహేష్ , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కురుమ సంఘం ఎన్నిక

**చేర్యాల,జనవరి 20 అక్షిత ప్రతినిధి:**



చేర్యాల పాత నియోజకవర్గ కురుమ సంఘం ఎన్నికను, శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె బీరన్న అధ్యక్షతన చేర్యాల పాత నియోజకవర్గ ఎన్నికను జరపగా, ఈ ఎన్నికల్లో గౌరవాధ్యక్షులు అనిల్, చేర్యాల కురుమ సంఘం అధ్యక్షులు గా ఓరుగంటి శంకరన్న, ప్రధాన కార్యదర్శిగా అందే నాని, కార్యదర్శిగా జంగిలి యాదయ్య, మరియు కమిటీ సభ్యులుగా 11 మందిని ఎన్నుకోవడం జరిగింది.

# లంచం ఇవ్వకుంటే ఇల్లు కూల్చివేశారు

**సిద్ధిపేట జనవరి 20 అక్షిత న్యూస్.**



సిద్ధిపేటఅనుకున్న లంచం ఇవ్వనందుకు 12వ వార్డు కౌన్సిలర్ భర్త తెలిజేరి శ్రీనివాస్ యాదవ్ మున్సిపల్ అధికారులతో కలిసి చాకలి వాళ్లకు చెందిన ఇళ్లను కూల్చివేసారని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆరోపించారు. సిద్ధిపేటలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 12వ వార్డులో కొందరు చాకలి వాళ్లు అత్యంత పేదరికంలో ఉన్నవారు ఇల్లు కట్టుకుంటామంటే కౌన్సిలర్ భర్త డబ్బులు డిమాండ్ చేశారని అన్నారు. అనుకున్న వాటికన్నా డబ్బులు తక్కువ ఇవ్వడంతో మున్సిపల్ అధికారులతో కుమ్మక్కై రాత్రికి రాత్రి వారి ఇంట్లో సామాన్లు ఉండగానే వస్తువులు చిందరవందరుగా చేస్తూ కూలగొట్టారని అన్నారు. ప్రజలకు మంచి చేయాల్సిన వార్డు కౌన్సిలర్ భర్త ఇదంతా ఆయన స్వలాభం కోసం చేయడం దారుణమని అన్నారు. ఇప్పుడు చాకలి వాళ్లు ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితి ఉందని వాళ్ళ ఉసురు ఆ కౌన్సిలర్ భర్తకు తగులుతుందని అన్నారు. ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా చాకలి వాళ్ళ ఇల్లు కూలగొట్టి రోడ్డుపై ఆక్రమించారని వారిపై నిందలు వేయడం సరికాదని అన్నారు. సిద్ధిపేట పట్టణంలో చాలావరకు ఆయా కాలనీలో రోడ్లను ఆక్రమించి ఇల్లు కట్టుకున్నారని వాటిని కూల్చివేసే దమ్ము మున్సిపల్ కమిషనర్ కు ఉద్యోగులకు మున్సిపల్ కౌన్సిల్ కు ఉందా అని మండిపడ్డారు. వెంటనే చాకలి వాళ్లకు తిరిగి మున్సిపల్ కమిషనర్ బాధ్యత వహించి ఇల్లు కట్టించాలని అన్నారు. లేదంటే దీనిపై పోలీసులకు కౌన్సిలర్ పై ఫిర్యాదు చేస్తామని కోర్టుకు కూడా వెళ్తామని అన్నారు. ఇల్లు కూల్చివేసే హక్కు మున్సిపల్ అధికారులకు ఎక్కడిదని అన్నారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారికి న్యాయం చేసే వరకు ఊరుకోబోమని అన్నారు. ఇకనైనా సిద్ధిపేటలో టిఆర్ఎస్ నాయకులు గూండా దందాగిరి మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గయాజుద్దీన్ నజ్జు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి: సిపిఐ

**అక్షిత చిట్యాల :**



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ కోరారు. శనివారం సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రామ దుర్గా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. చిట్యాల మున్సిపాలిటీ ఏర్పడిన నాటినుండి నేటి వరకు జరిగిన మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పనుల గురించి మరియు చేసిన ఖర్చు చేసిన నిధుల గురించి పుర ప్రజలకు తెలియజేయాలని కోరారు. పెండింగ్ పనుల పూర్తి కోసం వెంటనే నిధులు కేటాయించి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె షరీఫ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు లింగయ్య, పట్టణ నాయకులు దేశగాని బాలరాజు, మేకల భిక్షం, రావుల చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

## మహిళా సాధికారత ప్రతి ఒక్కరి బాధ్యత:

**అక్షిత, చిట్యాల**



మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి మహిళా సాధికారత సాధించేలా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా అన్నారు. శనివారం చిట్యాల మండలంలోని వేంభాయి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన మహిళా సాధికారిత అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సమాజంలో నేటికీ లింగ వివక్షత కొనసాగుతుందని దీనిని పూర్తిగా రూపుమాపేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బాలికల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమా, అరుణ, సుజాత, ఏఎన్ఎం స్వరాజ్యం, అంగన్వాడి టీచర్ సునీత, ఆశ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..





# పీవీ శ్రీ రమణ అన్న గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

ఏరువాక ఫౌండేషన్ వ్యవసాయ వార్షిక అవార్డు ప్రదానోత్సవం.




వార్త 5లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 21 జనవరి 2024 పేజీలు : 8

## తమ్మినేనిని పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

హైద్రాబాద్ ఎఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ని శనివారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శించారు. వారికి అందిస్తున్న వైద్య చికిత్సల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యవంతుడై రావాలని ధైర్యం చెప్పారు.

# అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



**జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**

**ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపెయిన్ తనిఖీ చేసిన కలెక్టర్**

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి యువతి, యువకులందరు ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు ఈ నెల 20,21 తేదీలలో జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు....మిగతా 2లో



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు భరోసా

వార్త 8లో




## ప్రభుత్వం ఆరు గ్యారెంటీలపై దృష్టి సారించాలి

వార్త 8లో

## ఇస్కాన్ ఆధ్వర్యంలో శోభాయాత్ర

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

అయోధ్యలో గల గ్రామ మందిర ప్రారంభోత్సవం మరియు ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కూకట్పల్లి ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు శోభాయాత్ర నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ శోభయాత్ర హైదర్ నగర్ నుండి ప్రారంభం చేసి వై జంక్షన్ వరకు వెళుతుందని అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గోని శ్రీ



రాముని కరుణ కటాక్షలు పొదలని, అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని భక్తులను కోరారు. శోభయాత్ర సందర్భంగా సుమారు అయిదు వేల మందికి అన్న ప్రసాదాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన ఎన్ఎస్ బిఆర్ ఫౌండేషన్

**వేములపల్లి, అక్షితప్రతినిధి:**

మండలంలోని మొల్కపట్నం గ్రామా నికి చెందిన బొల్లెపల్లి చిన్న మల్లయ్య అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎన్ఎస్ బిఆర్ ఫౌండేషన్, వ్యవస్థాపకులు, గ్రామపంచాయతీ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి రూ. 6వేలు నగదు ఆర్థిక సహాయం అందజేసి మృతుని అంత్యక్రియలకు హాజరైన 150మంది బంధు మిత్రులకు అవసరమైన భోజన వసతి కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పందుల జానకి రాములు, పందుల సైదులు, భారీ లింగయ్య, కానుగు రాములు, జేరిపోతుల గిరిబాబు, కొలిపాక మల్లయ్య, పందుల భీమయ్య, పందులపెద్దసైదులు, బొడ్డు వెంకన్న, ఉయ్యాలవెంకన్న, బొల్లెపల్లి చిన్న సైదులు, బొమ్మగాని లింగయ్య, బొమ్మగాని ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.





## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

వార్త 8లో

# ఎండుతున్న పంటలను కాపాడాలి

## సాగర్ నీటిని విడుదల చేయాలి

## రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంగారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**




నాగార్జునసాగర్ ఎడమ కాల్వ నీటిని విడుదల చేసి ఎండిపోతున్న యాసంగి పంటలను కాపాడాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమాజానికి ధాన్యం ఎంతో అవసరమని ఆ పంటలను కాపాడాలన్నారు. ఎడమ కాల్వ ఆయకట్టులో బోర్లు, బావులు, చెరువుల కింద 30శాతం వరి పంట సాగు చేశారని, భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో చేతికొచ్చిన పంట ఎండిపోతున్నదని వాపోయారు. పంట పొలాలను కాపాడేందుకు ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలని కోరారు. నాగార్జునసాగర్ డ్యాంలో 524 అడుగుల నీటిమట్టం ఉందని అందులో 15 టీఎంసీల నీటిని వాడుకునే అవకాశముంటుందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటం వల్ల ఆ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి ఆల్మట్టి ద్వారా నీటిని తెప్పించుకొని సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపి భూగర్భ జలాలు పెంపొందించాలన్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి పది పదిహేను రోజులు నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. అలా చేస్తే భవిష్యత్తులో తాగునీటి సమస్య కూడా ఉండదన్నారు. నీటి విడుదలపై ప్రభుత్వం స్పందించకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, రాగిరెడ్డి, మంగారెడ్డి, తిరుపతి, రామ్మూర్తి, ఎండి.అంజద్, నాయకులు జి.రామచంద్రు, జి.వీరాచారి, పి.రామ్మూర్తి, రామారావు, బ్రహ్మచారి పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**





జనవరి 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణ%%హంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్ తో కలిసిఅన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 26న జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల కొరకు ముందుగానే ఆయా శాఖల అధికారులు సమీక్షించుకోని ఏర్పాట్లు చేయాలని అన్నారు.సీటింగ్,వేదిక ఏర్పాట్లు చేయాలని అర్.డి. ఓ ను ఆదేశించారు.పరేడ్ మైదానంలో పారిశుధ్య ఏర్పాట్లు, మంచినీరు సరఫరా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.విద్యార్థినీ,విద్యార్థులచే జాతీయ సమగ్రత,దేశ భక్తిని చాటేలాసాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు.ముఖ్య అతిథి సందేశంను రూపొందించాలని సి.పి. ఓ. ను ఆదేశించారు.మెడికల్ క్యాంప్,108 వాహనం ఏర్పాటు చేయాలనిజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని,అగ్ని మాపక వాహనం ఏర్పాటు చేయాలని అగ్ని మాపక శాఖ అధికారిని ఆయన ఆదేశించారు.పోలీస్ శాఖచే గౌరవ వందనం, బందో బస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అభివృద్ధిని వివరిస్తూ వివిధ శాఖలు, శకటాలు స్టాళ్లను ఏర్పాటు చేయాలని, కార్యక్రమాలన్ని ప్రణాళిక బద్ధంగా జరిగేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రవి, జడ్.పి.సి. ఈ. ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,డిఆర్డిఓ కాలిందిని, సిపిఓ బాల శౌరి,డి.ఈ. ఓ.బిక్ష పతి,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌర సరఫరాల డి.యం.నాగేశ్వర రావు,ఎస్.సి.కార్పొరేషన్ ఈ.డి.శ్రీనివాస్ డిడబ్ల్యుఓ కృష్ణ వేణి,డి.పి.అర్. ఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో రామరాజ్య స్థాపన కోసం నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారు.కుమార్ యాదవ్.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ హనుమాన్ దేవాలయంలో డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ అయోధ్యలో రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం దేశంలో ఒక యజ్ఞం లాగా జరుగుతుంది అన్నారు.ప్రజలందరూ భాగస్వామ్యం కావడం ప్రపంచానికి గొప్ప సందేశాన్ని పంపినట్టుగా ఉన్నది అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు అన్నారు. స్వచ్ఛమైన వాతావరణంలో స్వచ్ఛమైన మనుసుకలిగిన రాముని ప్రతిజ్ఞ జరగడం కోసం ఆలయాలను శుద్ధి చేసుకొని,పరిసరాలను పరిశుభ్రంగా చేయాలని మోడీ ఇచ్చిన ఒక్క పిలుపుతో ప్రజలందరూ పాటించడం చాలా సంతోషంగా ఉన్నది అన్నారు. స్వచ్ఛ ప్రబుత్వన్నినడుపుతూ దేశంలో రామరాజ్యం స్థాపించడం కోసం నిరంతరం కృషి చేస్తున్నాడు అన్నారు.అందుకోసం మనమంతా మద్దతుగా నిలుద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు,మహిళ మోర్చ నాయకురాలు స్రవంతి,నాయకులు కేశవరావు, నర్సింహ రెడ్డి,రమేష్,రాజు, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి





(మొదటి పేజీ తరువాయి)

శనివారం నల్గొండ పట్టణం లో ప్రగతి జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు 116,117,కాకతీయ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన 115 పోలింగ్ కేంద్రాలనందు ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వారిగా అర్హులైన నూతన ఓటర్లను గుర్తించాలని, 18 సంవత్సలు నిండిన యువతి, యువకులతో పాటు దివ్యాంగులు మరియు ట్రాన్స్జెండర్ లను ఓటర్లుగా నమోదుచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటర్లకు వారి వివరాలలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడం జరుగుతుందని, బిఎల్ఓ లు ఇంటింటి సర్వే ద్వారా ఓటర్లను చైతన్యవంతులను చేయాలని, చనిపోయిన వారి వివరాలను జాబితా నుండి తొలం గించాలని తెలిపారు, పోలింగ్ కేంద్రంలో బూత్ లెవెల్ అధికారులు అందుబాటు లో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి, తహశీల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చున్నితో ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య.

**శేరిలింగంపల్లి:**

అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చందనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని పాపి రెడ్డి కాలనీ, సందయ్య నగర్ లో చోటుచేసుకుంది. మృతుని పేరు సతీష్ (25) స్థానికంగా ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. మృతుడు తల్లీ, సోదరీ లతో కలసి నగరంలో జీవిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# అభివృద్ధి ప్రారంభోత్సవాల్లో ప్రొటోకాల్ పాటించాలి

## -జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**చేర్యాల,జనవరి 20 అక్షిత ప్రతినిధి:**



ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధిపై ఆరు జిల్లాల కలెక్టర్లు,12 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, వివిధ శాఖల ఉన్నతాధి కారులతో హన్మకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని నియోజకవర్గంలో చేపట్టాల్సిన పనులు, పలు సమస్య లను సకాలంలో పూర్తియేలా చూడాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లి విన్నవించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ చెరువుల్లో నీళ్లు లేవు,గతేడాది జనగాం లో 249 చెరువులకు గాను 159చెరువులు నింపి రైతులకు సంవృద్ధిగా సాగునీరు అందించడం జరిగిందని,కానీ ఈ సంవత్సరం 249 చెరువులకు గాను కేవలం 5చెరువులను మాత్రమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నింపింది అన్నారు. ఇప్పటికీ ప్రభుత్వం నుండి ఎంత ఆయకట్టుకు నీరందిస్తారనే సమాచారం లేకపోవడంతో రైతులు దిక్కులేని స్థితిలో ఉన్నారని, యాసంగిలో లక్ష20వేల ఎకరాలలో వరి సాగు చేయడం జరిగిందన్నారు. ఈ సారి 60వేల నుంచి 70వేల మధ్యలో వరి సాగు జరుగుతుందా ? లేదా అని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కావున జనగామ నియోజకవర్గంలోని బొమ్మకూరు, లద్దునూర్, తపస్ పల్లి రిజర్వాయర్లతో పాటు ఆయకట్టు చెరువులన్నీ నింపితే రైతులకు సరిపడు నీరు అందుతుందని, వెంటనే చెరువులు నింపి ఆయకట్టు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అదేవిధంగాగతేడాది మంజూరైనా రోడ్లు, పెండింగ్ రోడ్ల పనులు వెంటనే ప్రారంభించాలి. గత ప్రభుత్వంలో పనులు పూర్తి అయ్యి ప్రారంభంకానీ అంగన్వాడీ సెంటర్లు, జీపి భవనాలు, కమ్యూనిటీ హాల్ లు వెంటనే ప్రారంభించాలన్నారు.అదే విధంగా అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించేలా చూడాలని ఈ సందర్భంగా మంత్రులను ఎమ్మెల్యే పల్లా కోరారు.

# చిత్తారమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి.ఎమ్మెల్యే...





**మేడ్చల్,అక్షిత బ్యూరో:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం125 గాజులరామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో చిత్తారమ్మ జాతర ఏర్పాట్లపై శనివారం.ఎమ్మెల్యే కేపీ వివేకానంద అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా. ఎమ్మెల్యే కేపీ వివేకానందమాట్లాడుతూ. తెలంగాణలో అత్యంత వైభవంగా జరిగే జాతరల్లో చిత్తారమ్మ దేవి జాతర కూడా ఒకటని, ఈ జాతరలో అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అంతకముందు చిత్తారమ్మ జాతరపై సమీక్ష సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద.కి.ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి, బాలానగర్ డిసిపి ఎస్.శ్రీనివాసులు, ఇతర అధికారులు, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, రషీద్ బేగ్,జగద్గిరి గుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

# పట్టభద్రులందరూ విధిగా తమ ఓటు నమోదు చేసుకోవాలి..డిఏఓ రాధ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



నల్గొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని పట్టభద్రులందరూ విధిగా తప్పకుండా తమ ఓటు నమోదు చేసుకోవాలని రెవిన్యూ డివిజన్ కార్యాలయ పరిపాలన అధికారి, ఓటు నమోదు డిజిగ్నేటెడ్ అధికారి రాధ కోరారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆర్డీవో కార్యాలయంలో ఓటు దరఖాస్తు ఫారాలను సమర్పించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిపాలన అధికారి రాధ మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2020 వరకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతైన వారు ఓటు నమోదు చేసుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటు హక్కు వినియోగించుకున్న, అర్హత కలిగిన వారందరూ తిరిగి ఫిబ్రవరి 6లోగా ఆన్లైన్లో గాని ఆఫ్లైన్లో గాని ఫారం- 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని లింగంగౌడ్ అర్హులైన పట్టభద్రులని కోరారు.

# సర్పంచ్ అధ్యక్షతన వెలికట్ట గ్రామ జనరల్ బాడీ మీటింగ్.

**కొండపాక జనవరి 20 అక్షిత న్యూస్.**



కొండపాక మండలం వెలికట్ట గ్రామపంచాయతీ చిట్టచివరి జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ మీటింగ్ కి సభా అధ్యక్షత గా స్థానిక సర్పంచ్ అమర రమేష్ మరియు ముఖ్యఅతిథిగా డిపిఒ దేవకి దేవి స్థానిక ఎంపీటీసీ మరియు ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు చింతల సాయిబాబా గౌడ్ మరియు వార్డ్ మెంబర్స్ కో ఆప్షన్ మెంబర్స్ గ్రామపంచాయతీ సెక్రటరీ కార్మికులు పాల్గొనడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ మరియు ఎంపిటిసి, ఎంపీడీవో గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించిన ప్రజలకు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలియజేసి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేకూరాలని కోరుతూ అందరికీ శుభాభివందనాలు తెలియజేయడం జరిగింది.

# శోభాయమానంగా శ్రీ రామ విజయ సంకల్ప యాత్ర



**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

అయోధ్యలో జనవరి 22 వ తేదిన శ్రీ రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా సూర్యాపేట పట్టణంలో దేవాలయాలు, ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రామ విజయ సంకల్ప యాత్ర సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ప్రధాన వీధుల గుండా శోభాయమానంగా జరిగిందిలి. శనివారం జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజారు వేదాంత భజన మందిరం వద్ద శోభాయాత్రను ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావులు ప్రారంభించారు. అనంతరం సూర్యపేట జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగిన శోభాయాత్రకు మహిళలు వీధివీధిన నీలారబోసి మంగళహారతులు పట్టి ఘన స్వాగతం పరికి తమ భక్తిని చాటుకున్నారు.

# బడుల బలోపేతానికి దాతలు ఔదార్యం... ఎంఇఓ బాలాజీనాయక్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని మండల విద్యాధికారి బాలాజీ నాయక్ పేర్కొన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం ప్రాథమిక పాఠశాలలో మండల పరిషత్ మాజీ అధ్యక్షులు పెలపోలు తిరుపతమ్మ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అన్ని వర్గాలను ఆదరించే ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులు అవసరాలను తీర్చేందుకు ప్రజా ప్రతినిధులు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. సమాజ సహకారంతో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసి తల్లిదండ్రుల సూచనల మేరకు పాఠశాలల నిర్వహణ చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు సమాజానికి దూరమైతే కొన్ని వర్గాలు విద్యకు దూరమవుతారని, అన్ని వర్గాలను ఆదరించే పాఠశాలలను బలోపేతం చేసేందుకు దాతలు చేయూతనందించాలన్నారు. కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు పెలపోలు తిరుపతమ్మ, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు గరినే సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు అల్లం అనంతరెడ్డి, ఆడోతు చిన్న వెంకన్న, శ్రవణ్, కవిత, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రాంబాబు, యాదయ్య, పెంటమ్మ, రాణి, పరమేష్ పాల్గొన్నారు.



# గుంటూరు కారం సినిమాలో విలన్స్ కు మార్క్స్,లెనిన్ పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము.

సూర్యాపేట /అక్షిత ప్రతినిధి

:గుంటూరు కారం సినిమాలో విలన్స్ కు మార్క్స్,లెనిన్ పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము.అసభ్యకర మడత కుర్చీ బూతు పాటను తక్షణమే తొలగించాలిని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్లల సమావేశంలో %ూాణూఖ% సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహేష్ బాబు కథానాయకుడిగా విడుదల అయిన గుంటూరు కారం సినిమాలో విలన్స్ కు మార్క్స్,లెనిన్ పేర్లు పెట్టీ వారి పాత్రలను చెడుగా చూపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. అదేవిధంగా అసభ్యకరంగా రాసిన మడత కుర్చీ బూతు పాటని తక్షణమే సినిమాలో నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాము. సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ కు మతి భ్రమించింది.ప్రపంచ కమ్యూనిస్టు విప్లవకారులు,మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల పేర్లను ఈసినిమాలో విలన్స్ కి పెట్టి సమాజానికి తప్పుడు అవగాహన కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. కారల్ మార్క్స్ ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేసిన వ్యక్తి. శ్రామిక వర్గ సిద్ధాంతం "దాస్ కాపిటల్" రచించి ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గాన్ని విముక్తి చేయడానికి తన జీవితాన్ని ధారపోశాడు. అలాగే కామ్రేడ్ లెనిన్ మార్క్సిజంతో రష్యా దేశంలో విప్లవాన్ని విజయవంతం చేశాడు.




దోపిడీ, పీడన, అణచివేత లేని సోషలిస్టు సమాజాన్ని ఏర్పరిచాడు. అలాంటి మహానేతల పేర్లని గుంటూరుకారం సినిమాలో విలన్స్ కి పెట్టడం తీవ్రమైన అభ్యంతరకరం. అలాగే సినిమాలో అసభ్యకరంగా రాసిన మడతకుర్చీ బూతు పాటను పెట్టడాన్ని %ూాణూఖ%, జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.డైరెక్టర్ త్రివిక్రమ్, హీరో మహేష్ బాబు చేసిన ఈ ఘోరమైన తప్పిదానికి బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పి వీటిని తొలగించాలి. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా గుంటూరుకారం సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్ల ముందు ఆందోళనలు చేపడతామని.హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి, మందడి శ్రీధర్, పడిదల మురళి, శశి కుమార్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ కాంగ్రెస్. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..



మేడ్చల్, అక్షిత బ్యూరో :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనారిటీ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్ అధ్వర్యంలో మైనారిటీ కాంగ్రెస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన.టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి. కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ నాయకులు జలీల్ ఖాన్,అబ్దుల్ గఫార్,సయ్యద్ షఫీ,ఎండి కమారుద్దీన్,ఎండి అజీమ్,ఎండి నాసిర్,ఎండి సల్మాన్,సబా బేగమ్ తదితరులు పాల్గొన్నారు..

# కామ్రేడ్ మీసాల సైదయ్య సేవలు మరువలేనివి.

గరిడేపల్లి అక్షిత న్యూస్.

కమ్యూనిస్టు పార్టీ లో తన జీవితం చివరి వరకు ఉండటమే కాక,పేదల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ మీసాల సైదయ్య అని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ రోజు గరిడేపల్లి మండలం కల్మలచెర్వు గ్రామం లో జరిగిన కామ్రేడ్ మీసాల సైదయ్య సంతాప సభలో వారు మాట్లాడుతూ, తన జీవిత కాలం లో ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చిన, ఎవరికీ భయపడకుండా, జీవితం చివరి వరకు కమ్యూనిస్టు పార్టీ లో కొనసాగి అమరుడైన కామ్రేడ్ సైదయ్య జీవితం అందరికి ఆదర్శం



అని, వారు మన మధ్య లేకున్నా వారి ఆశయాలు సాధించటం కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ముందుకు సాగాలని వారుకోరారు. ఈ సంతాప సభలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు, యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, కంబాలపల్లి వెంకటనారాయణ, పందిరి నాగయ్య, రెడబోతు అప్పిరెడ్డి, పంగ గోవిందు, షేక్ నబిసాహెబ్, దాసరి లక్ష్మయ్య, ఎస్ కే దస్తగిరి, పాశం కృష్ణరెడ్డి, పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరం విజయవంతం



ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో పశు గణాబివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువైధ్య శిబిరం ఏర్పాటు చేశారు.150 పశువులకు పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైధ్యదికారి టి సంజయ్ రెడ్డి గోపాల మిత్రలు తాజ్ తదితురులు పాల్గోన్నారు.

# ముగ్గుల వెలుగు లో అయోధ్య సీతా రాముల చిత్రం

వరంగల్ , అక్షిత బ్యూరో

ఈనెల 22న నరేంద్ర మోడీ తలపెట్టిన అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ప్రతి ఇంటి లో ఐదు దీపాలను వెలిగించాలని పిలుపునిచ్చారు అందులో భాగంగా వరంగల్ నగరంలో గల 42వ డివిజన్ రంగసాయిపేట గంగపుత్ర వీధిలో ఇంటి ముందు సాయంత్రం ముగ్గుల వెలుగులో అయోధ్య సీతా రాముల చిత్రమును తత్తరి మంజు భార్గవి జిజుల సరోజన కుటుంబ సభ్యులు కలిసి ముగ్గు రూపంలో ఇంటి ముందు వేసి ఐదు దీపాలను వెలిగించి జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేసినారు.



# అక్షిత క్యాలెండర్ ఆవిష్కరణ.లో వైస్ చైర్మన్. తుడుం పద్మారావు...

మేడ్చల్ అక్షిత బ్యూరో:

దుండిగల్ పురపాలక పరిధి బహదూర్ పల్లి దుండిగల్ పురపాలక వైస్ చైర్మన్ తుడుం పద్మారావు.తన కార్యాలయంలో శనివారం.అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్. మేడ్చల్, అక్షిత బ్యూరో చీఫ్.ఎండి పాషా. ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ తుడుం పద్మారావు చేతుల మీదుగా.ఆవిష్కరించారు.ఈ సందర్భంగా. మాట్లాడుతూ. ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలని నిజాన్ని నిర్భయంగా రాయడంలో అక్షిత జాతీయ దినపత్రిక. ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..



# తమను తాము కాపాడుకోవాలి.. ఐసీఐడీఎస్ పిఓ మమత

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

బాలికలు తమను తాము కాపాడుకునే విధంగా శక్తివంతులు కావాలని ఐసీడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్. మమత కోరారు. శనివారం మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అన్నారం జడ్పి హైస్కూలులో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్వరక్ష డే నిర్వహించారు. కార్యక్రమంలో మమత మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుండాలని చదువులో రాణించాలని ఉన్నత శిఖరాలను చేరాలని చెప్పారు ఈ క్రమంలో ఎవరైనా అమ్మాయిలు వేధింపులకు గురైనట్లయితే ధైర్యంగా ఎదుర్కోవాలని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడకుండా తమను తాము కాపాడుకునేటట్లు ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు సుశీల, నజ్మా, హెచ్ఎస్, పిఎస్ ప్రధానోపాధ్యాయులు గోపి, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఎం.సైదులు, వెంకటేశ్వర్లు, ఎస్కె.ఉస్మాన్, వెంకటరెడ్డి, జ్యోతి, ఖమరున్నిసా, జయమ్మ, వినోద, ఇందిర, విద్యార్థులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# ఖమ్మం వేదికగా నూతన పీఎంజే జ్యువెల్స్ స్టోర్ ప్రారంభం

## పీఎంజే స్టోర్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, ఖమ్మం నగర మేయర్ నీరజ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**





దక్షిణ భారత్‌లో ప్రఖ్యాతిగాంచిన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్ పీఎంజే జ్యువెల్స్ ఆధ్వర్యంలో ఖమ్మంలో నూతన స్టోర్‌ను ఆవిష్కరించింది. శనివారం జరిగిన ఈ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని హాజరుకాగా గౌరవ అతిథిగా ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పీఎంజే జ్యువెల్స్ బిజినెస్ హెడ్ రామ్ రెడ్డితో పాటు ఖమ్మం పీఎంజే జ్యువెల్స్ స్టోర్ హెడ్ రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పీఎంజే జ్యువెల్స్ ఆధ్వర్యంలో మొదటి ఆరు రోజుల్లో ఆభరణాలను కొనుగోలు చేసే కస్టమర్‌లకు లక్కీ బహుమతిగా గోల్డ్ కాయిన్‌ను ప్రత్యేక ఆఫర్‌గా అందిస్తున్నారు. ఈ స్టోర్ వేదికగా నేటి నుండి ప్రత్యేక వివాహ ఆభరణాల ప్రదర్శనను ప్రారంభిస్తున్నారు. 20 జనవరి నుండి 25 జనవరి వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో విభిన్నమైన వినూత్నమైన డిజైన్‌లు అందుబాటులో ఉంటాయి. ఖమ్మంలోని కొత్త పీఎంజే జ్యువెల్స్ స్టోర్ అసాధారణమైన నైపుణ్యంతో పాటు అత్యద్భుతమైన డిజైన్‌లను అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. ఖమ్మంలోని ఔత్సాహిక కస్టమర్ల విభిన్న అభిరుచులకు అనుగుణంగా అందమైన డిజైన్ చేయబడిన నెక్లెస్‌లు చెవిపోగులు, ఉంగరాలు తదితర అన్నిరకాల ఆభరణాలు స్టోర్‌లో కొలువుదీరాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని మాట్లాడుతూ ఖమ్మంలో పీఎంజే జ్యువెల్స్ కొత్త స్టోర్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉంది. బ్రాండ్ స్థిరమైన ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుతోంది. ఖమ్మం ప్రజలు ఇక్కడ అందిస్తున్న అద్భుతమైన హస్తకళ మరియు కలకాలం నిలిచిపోయే డిజైన్‌లను అభినందిస్తారని ఆస్వాదిస్తారని విశ్వసిస్తున్నాని తెలిపారు. కొత్త స్టోర్ విశేషాలు, ప్రత్యేక ఆఫర్ గురించి పీఎంజే జ్యువెల్స్ బిజినెస్ హెడ్ రామ్ రెడ్డి పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎంజే జ్యువెల్స్‌ని ఖమ్మంకు తీసుకురావడం మాకు చాలా గౌరవంగా ఉంది. మేము ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ఆహ్వానాన్ని అందజేయాలనుకుంటున్నాం..మా బ్రాండ్‌ను ప్రతిబింబించే సౌందర్యం హస్తకళను అనుభవించడానికి విచ్చేయాలని తెలిపారు. మా కృతజ్ఞతకు చిహ్నంగా ఆరు రోజుల వివాహ ఆభరణాల ప్రదర్శనలో మా విలువైన కస్టమర్‌లకు కాంప్లిమెంటరీ బంగారు నాణేలను అందిస్తున్నామని వివరించారు. పీఎంజే జ్యువెల్స్ ఖమ్మం స్టోర్ హెడ్ శ్రీ రాజశేఖర్ మాట్లాడుతూ పీఎంజే జ్యువెల్స్ అసాధారణమైన నాణ్యత విలువైన సేవలను అందించడంలో ఖ్యాతిని పొందింది. ఖమ్మంలోని కొత్త స్టోర్ పీఎంజే బ్రాండ్ వృద్ధితో పాటు వినియోగదారులకు మరపురాని షాపింగ్ అనుభవాన్ని అందింస్తుందని అన్నారు. ఖమ్మం ప్రజలకు మేలైన అత్యుత్తమ ఆభరణాలను అందించడానికి మేము కృషి చేస్తున్నామన్నారు. సౌందర్యవంతంగా డిజైన్ చేయబడిన వివాహ ఆభరణాల్లో సొగసైన ఆధునిక అభిరుచులకు అద్దం పట్టేవి ఆభరణ ప్రియులకు ఆకట్టుకుంటాయి. కొత్త స్టోర్‌లో 6 రోజుల వివాహ ఆభరణాల ప్రదర్శన ప్రతి ఒక్కరికీ అరుదైన డిజైన్లను అందిస్తాయి. ఖమ్మంలోని పీఎంజే జ్యువెల్స్ కొత్త స్టోర్ కేవలం షాపింగ్ గమ్యస్థానం మాత్రమే కాకుండా బ్రాండ్ గొప్ప వారసత్వాన్ని కొనసాగించడంలో స్వచ్ఛత ప్రమానాలను పాటిస్తుందన్నారు.

# ఫిబ్రవరి 16న సమ్మెను జయప్రదం చేయండి

## కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శి యాటల సోమన్న

**అదిలాబాద్ అక్షిత బ్యూరో:-**

అదిలాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు కావస్తున్న ప్రజలకు కార్మికులకు రైతులకు ఉపయోగపడే పనులు ఏ ఒక్కటి చేయకపోగా గత పది సంవత్సరాలుగా దేశ కార్మిక వర్గం పైన ప్రజానీకం పైన ఎనలేని భారాలని మోపుతూ హక్కులను దూరం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నది. ఈ విధానాలకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మిక సమ్మెకు గ్రామీణ బందుకు పిలుపునిస్తున్నాయి. ఈ గ్రామీణ బందును సమ్మెను కార్మికులు కర్షకులు వ్యవసాయ కార్మికులు అందరూ కలిసి జయప్రదం చేయాలని బిజెపి ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి యాటల సోమన్న పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోట్లను వెంటనే రద్దు చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వాటాల అమ్మకాలను వెంటనే నిలిపివేయాలి ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెంచి బలోపేతం చేయాలి. కార్మికులందరికీ కనీస వేతనం రూపాయలు 26,000 చెల్లించాలి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి శాస్త్రీయ పద్ధతుల్లో ప్రతి పంటకు గిట్టుబాటు ధరలను ఇవ్వాలి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలి రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలి 200 పని దినాలను కల్పించాలి. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొజ్జ ఆశన్న అన్నమొల్ల కిరణ్ ఉపాధ్యక్షులు డి మల్లేష్ లింగాల చిన్నన్న ఏం గంగన్న డి వెంకటమ్మ సహాయ కార్యదర్శి నవీన్ కుమార్ పెర్క దేవిదాస్ జిల్లా కమిటీ సభ్యులు అగ్గిమల్ల స్వామి సురేందర్ పండుగ పొచ్చన్న శ్రీనివాస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# ఏరువాక ఫౌండేషన్ వ్యవసాయ వార్షిక అవార్డు - 2023 ప్రదానోత్సవం

## అవార్డు గ్రహీత శాస్త్రవేత్త ఏ కిరణ్

**గరిడేపల్లి, అక్షిత న్యూస్ :**

వ్యవసాయ రంగంలో కృషిని గుర్తించి, తదుపరి ప్రయత్నాలను ప్రేరేపించడానికి, ఏరువాక ఫౌండేషన్ వివిధ విభాగాలలో ప్రతిష్టాత్మకమైన ఏరువాక వ్యవసాయ వార్షిక అవార్డులను ఏర్పాటు చేసింది. ప్రతి సంవత్సరం ఇరు తెలుగు రాష్ట్రాలలో వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తున్న వ్యవసాయ కళాశాలలు మరియు వాటి అనుభంద విభాగాలలో, వ్యవసాయ కంపెనీలు, కే.వి.కే లలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, విద్యార్థులు, పాత్రికేయులు, అగ్రి యాప్స్, సామాజిక మాధ్యమాల నిర్వాహకుల మరియు సృజనాత్మక రైతుల యొక్క విశిష్టమైన సేవలను ఏరువాక ఫౌండేషన్ గుర్తించి ఈ అవార్డులను అందిస్తుంది. వ్యవసాయ, అనుబంధ రంగాలలో విశేష ప్రతిభ కనపరచిన శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, విస్తరణ విభాగంలో అధికారులను అవార్డులతో ప్రతి సంవత్సరం ఘనంగా సత్కరిస్తుంది. ఈ కార్యక్రమం 2024 జనవరి 20 వ తేదీన, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్ మల్లారెడ్డి యూనివర్సిటీ మైసమ్మగుడా, దూలపల్లి, హైదరాబాద్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గౌరవనీయులు పద్మశ్రీ చింతల వెంకట్ రెడ్డి, మరియు ఏరువాక ఫౌండేషన్ ఫౌండర్ శ్రీ. గారా రాఘవరావు చేతుల మీదుగా కే.వి.కే గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ ఏరువాక ఫౌండేషన్ వ్యవసాయ వార్షిక అవార్డులు %--% 2023 ఉత్తమ శాస్త్రవేత్తల విభాగంలో అందుకున్నట్లు తెలియజేశారు. ఇవి శాస్త్రవేత్తలకు, రైతులకు %ఁ% విస్తరణ విభాగంలో సేవలు అందించిన అధికారులకు వారి అభ్యున్నతికి కృషి చేసిన వారికి ఇచ్చే గొప్ప గౌరవమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాస్త్రవేత్తలు చేపట్టిన వివిధ శిక్షణా కార్యక్రమాలు, రైతులను సేంద్రీయ లేదా ప్రకృతి వ్యవసాయ మీద చైతన్యం చేయడం మరియు వ్యవసాయ అనుబంధ రంగాల్లో విస్తృత కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించినట్లకు గాను ఈ అవార్డు ను పొందినట్లు తెలిపారు. వీరితోపాటు 9 మంది ఉత్తమ రైతులకు, వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు విశేష కృషి చేసిన 13 మంది శాస్త్రవేత్తలు, 3 మంది ఉత్తమ మిద్దెతోట పెంపకదారులకి, ఉత్తమ వ్యవసాయ పాత్రికేయుడు (విలేఖరి), ఉత్తమ ఎఫ్ పి ఓ మరియు ఉత్తమ సృజనాత్మక ఆలోచన (స్టూడెంట్స్) విభాగములో ఏరువాక ఫౌండేషన్ వ్యవసాయ వార్షిక అవార్డు%--% 2023 అందించారు. కే.వీ.కే బోర్డ్ యాజమాన్యం, శాస్త్రవేత్తలు, ఇతర సిబ్బంది మరియు పత్రిక విలేఖరులు అందించిన కృషి సహకారం గాను అందరికి కే. వి కే శాస్త్రవేత్త ఎ.కిరణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డ్ అందుకోవడంతో బాధ్యత ఇంకా పెరిగిందని ఇంకా ఎక్కువ మొత్తంలో రైతులకి వ్యవసాయ శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గౌ? పద్మశ్రీ చింతల వెంకటరెడ్డి ఆర్గానిక్ ఫార్మర్, ఇంటర్నేషనల్ ప్లానెట్ అవార్డ్ గ్రహీత గౌరవ అతిథులు, ప్రత్యేక అతిథులు, డాఎఎ వి.ఎస్.కె. రెడ్డి వైస్ ఛాన్సలర్, మల్లారెడ్డి యూనివర్శిటి, డాఎఎ ఎ.రాజారెడ్డి డీన్, స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్, మల్లారెడ్డి యూనివర్శిటీ, శ్రీ సి.హెచ్.సుధాకర్ రావు చైర్మన్, అగ్రి హార్టికల్చరల్ సొసైటి అధ్యక్షులు, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం, తెలంగాణ. శ్రీమతి సూర్యకళ ప్రెసిడెంట్, గ్రామభారతి, శ్రీ శ్రీనివాసరావు హర్కర ఫౌండర్, సిటి ఆఫ్ టెర్రస్ గార్డెనర్స్, శ్రీ బ్రిగేడియర్ పి.గణేశం ఫౌండర్, పల్లె సృజన. మరియు రైతులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి ఆమడ దూరం చిన్మయి తండా... చేద బావి నీరే శరణ్యం







**అదిలాబాద్ బ్యూరో అక్షిత:-**

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని చిన్మయి తండా గ్రామం అబివృద్ధి కి ఆమడ దూరం లో ఉంది. ఇటీవల ఆ గ్రామాన్ని సాక్షర ప్రతినిధి సందర్శించిన సందర్భంగా పలు విషయాలు బయట పడ్డాయి. ఆ గ్రామంలో 40 కుటుంబాలున్నాయి.35 మథురా, గౌర్మాటి 2 కుటుంబాలు, వంజరి కులానికి చెందిన కుటుంబాలు 2, ఒక ఓడ్ కుటుంబం నివాసం ఉంటున్నాయి. వారికి కనీసం తాగు నీటి సౌకర్యం లేదు చేద (బొడ బావి )నీరే శరణ్యం.ఈ బొడ బావి ఊరికి పార్లాంగ్ దూరంలో ఉంది. బొడ బావి లోతుగా ఉంది. ఎవరైనా ప్రమాద వశాత్తు బావిలో పడితేప్రాణాలు పోవడం తప్ప బయట పడే అవకాశం లేదు. పెద్దలు పొలం పనులను చూసుకోవడానికి వెళ్ళితే పిల్లలే బావి వద్దకు నీటికోసం వెళ్ళవచ్చు అప్పుడు వారు అందులో పడితే ఎవరు బాధ్యత వహించాలి. ఊరు లో 2013-14 నుంచి ఒక పాఠశాల భవనం నిర్మాణంలో ఉంది. పిల్లలకు ఉన్న ఒక భవనం సరిపోవడం లేదు. అంగన్వాడీ సెంటర్ లేదు. అందువల్ల చిన్న పిల్లల ఆలనాపాలన కష్టంగా ఉంది. పిల్లలకు పౌష్టిక ఆహారం అందడం లేదని ఆ గ్రామస్తులు విచారాలు వ్యక్తం చేస్తున్నారు. చిన్మయి తండా కు పోవాలంటే హార్కయి చౌరస్తా నుంచి 4 కిలోమీటర్లు ఉంటుంది. సమీపంలో ఇంకో రెండు మూడు గ్రామాలు ఉన్నాయి. రోడ్డు సౌకర్యం సరిగా లేక ప్రభుత్వ బస్ గానీ,




ఆటోల్లో రాకపోకలు చేయలేక ఇబ్బందిగా ఉంటుంది. అత్యంత అవసరం అయిన సమయం లో చాలా కంగారు పడాల్సి వస్తుంది. తాగునీరు, అంగన్వాడీ సెంటర్, రోడ్డు సౌకర్యం కల్పించి మా గ్రామముని అభివృద్ధి పర్చాలని ఆ ప్రజలు కోరుతున్నారు. చేద (బోడబావి )నుంచి ఒక గ్రామస్తుడు ఇంటి నిర్మాణం కోసం నీరును కరెంటు మోటర్ ద్వారా పైకి తోడుతునప్పటికిని ఇతరులకు అతను నీరు తాగుటకు గానీ, పశువులకు ఇవ్వడని గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వం మాకు అన్ని విధాలుగా ఆడుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# బోథ్ లో ముజ్గి మల్లన్న పల్లకి ఊరేగింపు

**అదిలాబాద్ అక్షిత బ్యూరో:-**

నిర్మల్ జిల్లా నిర్మల్ మండలం ముజ్గీ మల్లన్న. గ్రామంలోని మూజ్గి మల్లన్న దేవాలయం నుంచి భక్తుల పాదయాత్రతో ప్రారంభమైన మల్లన్న పల్లకి పల్లకి పాదయాత్ర శనివారం బోథ్ మండల కేంద్రంలోని పలు వీధుల గుండా దర్శనం ఇవ్వడంతో పలువురు భక్తులు పల్లకిలో ఉన్న ముజిగి మల్లన్న పలువురు భక్తులు దర్శించుకున్నారు ఈ సందర్భంగా మల్లన్న భక్తులైన మహేష్ గణేష్ మల్లేష్ లు మాట్లాడుతూ 70 సంవత్సరాలు నుంచి తరతరాలుగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం ముజిగి మల్లన్న దేవాలయం నుంచి ప్రారంభమైన 60 రోజులు పల్లకి పాదయాత్ర నిర్మల్ సారంగాపూర్ గుడిహత్నూర్ ఆదిలాబాద్ నుంచి మహారాష్ట్రలో బయలుదేరుతుంది మహారాష్ట్ర నుంచి పాట్నా లోని పుణ్య నది అయినటువంటి గంగాలో ముజిగ మల్లన్న స్నానం చేయించి అనంతరం తిరిగి ప్రయాణంలో మల్లన్న దేవాలయానికి తీసుకువచ్చి మల్లన్న ప్రోక్షణం చేసి పున్న ప్రతిష్ఠన చేయడం జరుగుతుందని అన్నారు అనంతరం ముజిగీ గ్రామంలో మాఘ పూర్ణిమ రోజు నుంచి ఐదు రోజుల పాటు ముజాగి మల్లన్న జాతర కొనసాగుతుందని అన్నారు ఈ ఐదు రోజులలో మొదటి రోజు మల్లన్న కళ్యాణం ఉత్సవం రెండవ రోజు నల్లకుండలు బోనాల పండుగ మూడవరోజు రథం ఊరేగింపు మహోత్సవం నాలుగవ రోజు నాగవల్లి కార్యక్రమం 5 వ రోజు అగ్నిగుండం ప్రవేశము ఉంటుందని మహేష్ మహారాజ్ గణేష్ మహారాజ్ తెలిపారు ఈ పల్లెకి కార్యక్రమంలో బొల్లారం అశోక్ జ్యోతి వర్మ మాధవ్ పోశెట్టి విజయలక్ష్మి భాగ్యలక్ష్మి ముజగి మల్లన్న భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రామాయణ కథా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



**అదిలాబాద్ బ్యూరో అక్షిత:-**

ఆదిలాబాద్ పట్టణంలోని రాంపూర్ లో గల ఇస్కాన్ ఆలయంలో జరుగుతున్న శ్రీమద్రామాయణ ప్రవచన కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు, ఇస్కాన్ సంస్థ వారు పాయల్ శంకర్ గారిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ ఇస్కాన్ సంస్థ ఈరోజు యావత్ ప్రపంచాన్ని హిందూ ధర్మం వైపు మరలేలా చేస్తూ హిందువులలో జాగృతిని కలిగిస్తూ విదేశీయులను సైతం ప్రభావితం చేస్తూ వారందరిని హిందూమతంలోకి తీసుకు వస్తున్న మహా గొప్ప సంస్థ ఇస్కాన్ అని అన్నారు. అయోధ్య అయోధ్యలో రామ్లల్ల విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా యావత్ భారత దేశంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఆలయంలో శ్రీరాముని చరిత్రను స్మరిస్తూ శ్రీరాముని గొప్పతనాన్ని ప్రతి ఒక్కరికి తెలిసేలా చేస్తున్న మహానుభావులు అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నాను అని అన్నారు, జనవరి 22న జరిగే రాంలల్ల ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతి హిందువు శ్రీరామ్ దీవాలిగా జరుపుకోవాలని అన్నారు. సోమవారం 22వ తేదీన పట్టణంలో నిర్వహించే ర్యాలీలో భారీ ఎత్తున హిందు బంధువులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ నిర్వాహకులు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేతాజీ నగర్ లో మంచినీటి సమస్యని జలమండలి అధికారులతో కలిసి పరిష్కరించిన కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ ఆలయం ఎదురుగా మంచినీటి పైప్లైన్ సమస్యని జలమండలి అధికారులకు తెలియజేసి జలమండలి అధికారుల ద్వారా పైపులను మరమ్మత్తులు చేస్తున్న కాలనీ అధ్యక్షులు భేరీ రామచంద్ర యాదవ్. కాలనీలో నెలకొన్న మౌలిక వసతులు మరి అదే విధంగా కాలనీలో ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారు.



# మానవాళికే కట్టుకునే బట్టను పరిచయం చేసిన గొప్ప కుటుంబం పద్మశాలీయులు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన,పద్మశాలీల చేనేత కుటుంబాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తది చేస్తోంది౹౹రాష్ట్రంలోని ప్రతి పద్మశాలిని కలిసి చైతన్యం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు౹౹శనివారం నాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రం గచ్చిబౌలి లో హైటెక్ సిటీ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకార మరియు నూతన 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు౹౹ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ ౹౹బాపూజీ స్థాపించిన రాజమొహల్లా పద్మశాలి భవన్ కేంద్రంగా రాష్ట్ర వ్యాప్త కార్యాచరణ ప్రణాళికతో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు౹౹ నూతనంగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన కార్యవర్గం ప్రతి పద్మశాలిని చైతన్యవంతం చేయాలని కోరారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మంత్రి పదవిని తృణ ప్రాయంగా పదవికి రాజీనామా చేసిన బహుజన బిడ్డ బాపూజీ గారు,1941 సంవత్సరంలో చేనేత సహకార సంఘాల వ్యవస్థను పతిష్ట పరచారు,బాపూజీ ఆశయ సాధనకోసం ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో సంప్రదించి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. సంఘటితంగా పద్మశాలీలు అందరూ కదలాలని పిలుపునిచ్చారు౹౹నూతనంగా ఎన్నికైన కార్యవర్గం౹౹అధ్యక్షులు గంజి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వరప్రసాద్,గౌరవ అధ్యక్షులు మెరువ సత్యనారాయణ,కోశాధికారి చెన్న రాము,ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేష్,పాలాది ప్రభాకర్,సిలివేరు మహేష్,కుకుడాల ఆంజనేయులు,శ్రీదేవి వైద్య,ముఖ్య సలహాదారులు బొల్లి కృష్ణహరి,పండాల నరసింహులు, సలహాదారులు,చింతకింది విటల్,మోతుక్కూర్ విజయలక్ష్మి, న్యాయ సలహాదారులు అనిల్ వైద్య,ఆర్థిక సలహాదారులు గంజి సాయికృష్ణ,కార్యనిర్వాహక కార్యదర్శి గద్దె శ్రీనివాస్, పులిజాల శివప్రసాద్,ఆడెపు మల్లేష్,గంజి అనురాధ, సాంస్కృతిక నిర్వాహకులు తిరుమల రఘురామ్,ప్రచార కార్యదర్శి, గడ్డం సురేష్,గద్దె జ్యోతి,తాటి విజయలక్ష్మి కార్యదర్శి కరుణాతం మునిందర్ తదితరులు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో నాయకులు మన్నేపల్లి సాంబశివరావు,గోపాల్,ప్రసాద్ పాల్గొన్నారు..

# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి...- తహశీల్దార్ విశాలాక్షి

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని బచ్చన్నపేట తహశీల్దార్ విశాలాక్షి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటు నమోదు దరఖాస్తు స్వీకరణ చివరి తేదీ ఫిబ్రవరి 6వ తేదీ కాగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన ఫిబ్రవరి 24న, అదేవిధంగా ఫిబ్రవరి 24 నుంచి మార్చి 14 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. అలాగే అభ్యంతరాల పరిష్కారం అనంతరం మార్చి 29వ తేదీతో పాటు తుది జాబితా ఏప్రిల్ 4న విడుదల చేస్తామన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఓటరు నమోదు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో 2023 నవంబరు 1వ తేదీ నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో ఓటు కలిగి ఉన్నవారు కూడా ఫారం - 18 నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ ఖాసీం, గిర్దావర్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

**అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి..**

18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా చేసుకోవాలని తహశీల్దార్ విశాలాక్షి అన్నారు. ఈ నెల శనివారము, ఆదివారం , 21వ తేదీల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నారు . పోలింగ్ స్టేషన్ల వద్ద బిఎల్వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటరు నమోదుతో పాటు మార్పులు, చేర్పులు, తొలగింపులు కూడా చేసుకోవచ్చని వెల్లడించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శనివారం రోజున తహసిల్దార్ కార్యాలయంలో తెలిపారు.

# డిసిసిబి అధ్యక్షులు కొత్త కురుమ సత్తయ్యకు ఘన సన్మానం

**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**





ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము లిమిటెడ్, బౌరంపెట్,మండలం-గండిమైసమ్మ దుందిగల్, జిల్లా-మెడ్చల్ మల్కాజ్గిరి హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు కొత్తకుర్మ సత్తయ్య , బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి భాస్కర సుబ్రమణ్యం , పిఎసిఎస్ బౌరంపెట్ ను శనివారము రోజున సందర్శించినారు.సంఘ కార్యాలయము, స%శీ%ఘ గోదాములను సందర్శించి ,సంఘ కార్యకలాపాల వివరములు సంఘా కార్యదర్శి సయ్యద్ అసదుల్లని అడిగి తెలుసుకున్నారు.ఇట్టి కార్యక్రమాల్లో సంఘ అధ్యక్షులు ఎం.బల్ రెడ్డి, సంఘ ఉపాధ్యక్షులు నల్తురి కృష్ణ , సంఘ డైరెక్టర్లు సిహెచ్ మహిపాల్ రెడ్డి, వి.పద్మావతి,ఈదులకంటి యాదయ్య,పాల్గొన్నారు. ఇటీవలే నూతనంగా బ్యాంకు అధ్యక్షుల పదవి బాధ్యతలు స్వీకరించినబ్యాంకు అధ్యక్షులు కొత్త కుర్మ సత్తయ్యని, బ్యాంకు సీఈఓ భాస్కర సుబ్రమణ్యంని ఎం.బాల్ రెడ్డి శాలువాతో సత్కరించినారు.

# పదివేల ఆర్థిక సహాయం ) అందించిన పగడాల సైదులు

**౹౹అక్షిత, తిరుమలగిరి (సాగర్)**

తిరుమలగిరి గ్రామముకు చెందిన మునగాల జానకిరాములు మరణ విషయము తెలుసుకున్న పగడాల సైదులు యాదవ్ జానకి రాములు పార్థివ దేహాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అంతిమ దహాన సంస్కారాల నిమిత్తం (10,000) పది వేయుల రూపాయలను మృతుడి తల్లి మునగాల సౌభాగ్యమ్మకుకి ఆయన ఆర్థిక సహాయం చేశారు. గ్రామంలో ఏ ఆపద వచ్చిన తన వంతుగా సహాయం చేస్తూ తిరుమలగిరి గ్రామప్రజలకు భరోసా కల్పిస్తున్నందుకు గ్రామ ప్రజలు ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతారు... కార్యక్రమంలో ఆయన వెంట బత్తుల,సత్యనారాయణ, గుంటోజు వాసుదేవా చారి, బుయ్య సైదులు, ఒబులునేని సురేశ్, పాల్గొన్నారు....



# ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం ప్రమాదాలను నివారిద్దాం

## ఖమ్మంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో భారీర్యాలీ

## -ర్యాలీలో పాల్గొన్న ఆర్టీవో గౌస్ పాషా ఎంవీఐ శంకర్ నాయక్ వరప్రసాద్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

వాహనదారులు ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఖమ్మం రోడ్డు రవాణా శాఖ అధికారి ఎండి గౌస్ పాషా పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు భాగంగా ఖమ్మంలోని రవాణా శాఖ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలన్నారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. అనంతరం ద్విచక్ర వాహనాలపై కార్లలో వివిధ వాహనాల్లో వెళ్తున్న డ్రైవర్లకు అధికారులు గులాబీ పూలు ఇచ్చి క్షేమంగా వెళ్లాలని సూచిస్తున్నారు. రోడ్డుపై ప్రయాణాలు చేసేటప్పుడు కుటుంబసభ్యులను బాధ్యతలను గుర్తుంచుకోవాలని జాగ్రత్తగా నడపాలన్నారు. ఈ మాస ఉత్సవాలు ఫిబ్రవరి 14 వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. మానవ తప్పిదాలు వల్లే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని యువత రోడ్డు భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంవీఐ శంకర్ నాయక్ వరప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు భరోసా

## కోడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి

**కొడంగల్,అక్షత ప్రతినిధి :**

కొడంగల్ నియోజకవర్గం లోని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు గుండుమల మండలం హనుమన్ పల్లి గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి కుటుంబం సభ్యులకు అక్షరాల (రెండు లక్షల 50 వేల రూపాయలు ) ఎల్ ఓ సి చెక్కుని అందించడం జరిగింది. కోస్గి మండలం పోతిరెడ్డిపల్లికి చెందిన ఎం లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు అక్షరాల (రెండు లక్షల రూపాయలు) ఎల్ ఓ సి చెక్కును కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతి రెడ్డి అందించడం జరిగింది.

# ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లపై దృష్టి సారించాలి

## -సిపిఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

కొణిజర్ల మండలం గోబ్బగుర్తి గ్రామంలో జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి వేములకొండ రమేష్ మాట్లాడుతూ పార్టీ నిర్మాణం పార్టీ సభ్యత్వాలు త్వరగా పూర్తి చేయాలని ఆయన మండలం లో అన్ని గ్రామాల పార్టీ కార్యదర్శులకు తెలియజేయడం జరిగింది. సిపిఐ పార్టీ మిత్రపక్షం అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి అని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వంద రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు బహుమతిగా ఇవ్వాలని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక హామీలన్నీ తుంగలో తొక్కిన విధంగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కావలసిన ప్రతి అవసరాన్ని తీర్చే విధంగా ప్రభుత్వం పని చేయాలని బడుగు బలహీన దళిత గిరిజన కార్మిక వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ఆయన సూచించారు కొనిజర్ల మండలంలో పలు రహదారులలో వంతెనలు చాలా ఇబ్బందికారంగా ఉన్నాయని ఆ సమస్యను స్థానిక ఎమ్మెల్యే స్పందించి వెంటనే మరమ్మత్తులను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు పాపగంటి సుదర్శన్ దుబ్బనబోయిన శేషయ్య దుబ్బనబోయిన వెంకట నరసయ్య పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

## జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధ

**కొడంగల్, అక్షిత ప్రతినిధి :**

కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలలో ఎస్పీ ఎన్ కోటిరెడ్డి ఐపిఎస్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ మరియు బృందం కొడంగల్ మరియు దౌల్తాబాద్ పోలీస్ లు కలిసి కొడంగల్ మండలంలోని కస్తూరి పల్లి గ్రామం శివారు లో మరియు దౌల్తాబాద్ మండలంలోని అంత్వార్, గుముడల్ గ్రామాలలో ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉన్నాయని పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా మూడు చోట్లా సుమారు 108 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ గణపతి సమక్షంలో పంచానామా నిర్వహించి ఆయా పోలీస్ స్టేషన్ ల నందు కేసు నమోదు చేయడం జరిగింది.

# స్మార్ట్ హోమ్ సొల్యూషన్స్ ప్రారంభించిన తుమ్మల యుగందర్





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం బైపాస్ రోడ్డు రెస్ట్ ఇన్ హోటల్ ఏదురుగా దాసరపు నాగర్జునా యజమాన్యంలో నూతన స్మార్ట్ హోమ్ సొల్యూషన్స్(ఎలక్ట్రికల్స్ , శానిటరీ) ను మంత్రి తుమ్మల తనయుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగందర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా తుమ్మల యుగందర్ మాట్లాడుతూ అధునాతన మైన ఎలక్ట్రికల్ ప్లబింగ్ శానిటరీ ఉత్పత్తులు వినియోగధారుల అబిరుచులకు అనుగునంగా అందించేందుకు ఖమ్మం నగర ప్రజలకు నాణ్యమైన సమాన్లు అందించి దినదిన అభివృద్ధి చేందాలని అకాంక్షించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో దాసరపు సింధు అశోక్ సాయి కుమార్ సంధ్య సమీరా రాజశేఖర్ సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిక్కిలినేని నరేందర్ పోట్ల విరేందర్ బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్ తదితురులు పాల్గోన్నారు.

# శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు

## -పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్

**చేర్యాల(కొమురవెల్లి),జనవరి 20 అక్షిత ప్రతినిధి:**



కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి నేడు పట్నం వారం సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ శనివారం మల్లికార్జున స్వామి ఆలయ పరిసర ప్రాంతాలను దర్శన ప్రాంతాలను, వీఐపీ పార్కింగ్ జనరల్ పార్కింగ్ దర్శన ప్రదేశాలను, పరిశీలించి, పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. బందోబస్తుకు వచ్చే పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ సరియైన సమయానికి వచ్చి విధులు నిర్వహించాలని, దర్శనానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. బందోబస్తు విషయంలో కానీ ఏ విషయంలోనైనా ఎలాంటి సమస్యలు ఉన్నా చేర్యాల సిఐ, హుస్నాబాద్ ఏసిపి, కొమురవెల్లి ఎస్ఐ లకు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. ఎగ్జిట్ వైపు నుండి ఎవరిని కూడా దర్శనానికి పంపవద్దని సూచించారు. క్యూలైన్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బందోబస్తు నిర్వహించాలని సూచించారు. బంధుబస్తు నిర్వహించే అధికారులు సిబ్బంది రిలీవర్ వచ్చేంతవరకు ఆ ప్రదేశాన్ని వదిలి వెళ్ళకూడదని సూచించారు. ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది రోడ్లపై వాహనాలు నిలపకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూపార్కింగ్ ప్రదేశాలకు పంపించాలని సూచించారు. దొంగతనాలు పిక్ ప్యాక్టింగ్ జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు. సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ లో 24%శ%7 నిఘా ఉంచాలని సూచించారు. బందోబస్తు వచ్చే పోలీస్ అధికారులకు సిబ్బందికి అకామిడేషన్ మరియు భోజన సదుపాయాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. మొదటివారం ఆదివారం రోజున పట్నం వారం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి బందోబస్తును 2 సెక్టార్లుగా విభజించడం జరిగిందన్నారు. టెంపుల్ ఆవరణ చుట్టుపక్కల దర్శన ప్రదేశాలు ఒక సెక్టరుగా, పార్కింగ్ ప్రదేశాలు రెండవ సెక్టార్గా విభజించడం జరిగింది జరిగిందని తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మించిన కొమరవెల్లి పోలీస్ స్టేషను సందర్శించి ఫర్నిచర్ గురించి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు అందె శ్రీనివాసరావు,ఎస్ మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసిపి సతీష్, ట్రాఫిక్ ఏసిపి ప్రసన్న కుమార్, ఎస్బి ఏసిపి రవీందర్ రాజు, చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, కొమరవెల్లి ఎస్ఐ నాగరాజు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

# పురపాలకలో ఆస్తిపన్ను సకాలంలో చెల్లించే విధంగా చూడాలి...

## -కమిషనర్. కే.సత్యనారాయణ రావు...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుందిగల్ పురపాలక కమీషనర్. అధ్యక్షతన ఆస్థి పన్ను వాసులు పైన బిల్ కల్లెక్టర్స్ కి రివ్యూ సమావేశం. నిర్వహించారు. పురపాలక పరిధిలో వున్నా భవన యజమాను దారులు ఆస్థి పన్ను చెల్లించి మునిసిపల్ అభివృద్ధి కి తోర్పడాలని సూచించినారు. బిల్ కల్లెక్టర్స్ అందరూ ప్రతి రోజు ఉదయం 8.00 గంటల వరకు ఆస్థి పన్ను వాసులు చేయాలనీ ముఖ్యంగా. మొండి ఆస్థి పన్ను బకాయి దారులను ఆస్థి పన్ను చెల్లించే విదంగా. వివరించాలని, లేని యడల వారికీ మునిసిపల్ ఆక్ట్ ప్రకారం రెడ్ నోటీసులను జరీ చేసి ఆస్థులను జప్తు చేస్తామని చెప్పారు. అందులో భాగంగా. మునిసిపల్ పరిధిలో వ్యపారం చేసేవారు వ్యాపారాలకు ట్రేడ్ లైసెన్స్ తప్పినిసారిగా. తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ పురపాలక కమీషనర్. కే. సత్యనారాయణ రావు. రెవిన్యూ ఆఫీసర్ పాల్గొన్నారు...

